VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd No. H/VJ/47

విశాలాంధ్ర

సంపుటి 24 సంచిక 234 | విజయవాడ 2—12—74 సోమవారం | 4 పేజీలు 25 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 7-50	రు. 8-10
3 నెలలకు	22-50	24-30
6 నెలకు	44-00	47-60
సంవత్సరమునకు	88-00	95-20

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

కర్నాటక మంత్రివర్గంలో కొత్తగా ఇద్దరికి స్థానం

బెంగుళూరు, డిసెంబరు 1

కర్నాటక మంత్రివర్గంలో అదనంగా ఇద్దరిని చేర్చుకోవస్తున్నట్టు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ ఉర్స్ నేడు తెలిపారు.

శ్రీయుతులు బి. సుబ్బయ్యశెట్టి, హెచ్. సి. శ్రీ కాంతయ్యలను స్టేట్ మంత్రులుగా చేర్చుకోవస్తున్నట్టు చెప్పారు.

మితవాదుల సవాలు ఎదుర్కొనేందుకు సమాయత్తం కండి

తొలగించిన రైల్వే కార్మికులను తక్షణమే తిరిగి నియమించాలి

సర్వీస్ బ్రేక్, వగపాధింపు చర్యల ఉపసంహరణకు ప్రదేశ్ కమ్యూనిస్టు మహాసభ డిమాండ్

తుంద్రంనగర్ (విశాఖపట్నం), నవంబరు 30

1974 మార్చి సమ్మెలో పనులనుండి తొలగింపబడినరైల్వే కార్మికులను వెంటనే తిరిగి పనుల్లో చేర్చుకోవాలని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుసమితి 13వమహాసభ డిమాండ్ చేసింది.

సమ్మెలో పాల్గొన్న కార్మికులపై పెండింగ్‌లో వున్న అన్ని కేసులను ఉపసంహరించాలని సర్వీస్ బ్రేక్‌ను రద్దుచేసి, వగపాధింపుచర్యలను నిలుపుచేయాలని డిమాండు చేసింది.

క్యాబిన్‌మన్ కార్మికులందరిని తిరిగి పనుల్లో చేర్చుకోవాలని, వర్కిమెంటుపోస్టుల మంజూరు చేసి, శాశ్వతీకరణ కార్మికులు, క్యాబిన్‌మన్ కార్మికులనే వర్తమాన చర్యలు చేయాలని కోరింది.

విరియల్లైన కార్మికులపిల్లలకు రిక్రూట్‌మెంటులో కలుగచేసిన నష్టపరిహారాలను రద్దు చేయాలని డిమాండ్ చేసింది.

డిప్యూటేషన్లు స్టోర్సుల ద్వారా నిత్యజీవితావసర వస్తువులను కార్మికులకు సరఫరా చేయాలని కూడా డిమాండు చేసింది.

రాష్ట్రంలో రైల్వే అభివృద్ధి పథకాలకు నిధులు లేవనే నెపంతో ఇంజనీరింగ్‌సూపర్‌వైజరీ సిబ్బందిని రిక్రెంచ్ చేయడంపట్ల తీర్మానంలో విరవన తెలిపింది. రాష్ట్రం ఎక్కడ కేంద్రం పనిస్తున్న వైఖరి తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని హెచ్చరించింది.

దక్షిణ మధ్య రైల్వే వర్కర్సు యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ తోళ్యభట్ల సత్యనారాయణ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ సమ్మె విషయంలో ప్రభుత్వం అనుసరించిన పచ్చి కార్మిక వ్యతిరేక విధానాన్ని తీవ్రంగా విమర్శించారు.

ఆంధ్రప్రదేశ్‌లోనే సికింద్రాబాద్, విజయవాడ, గుంతకల్లు, వాల్తేరు డివిజన్లలో సమ్మెలో పాల్గొన్నందుకు 10 వేల మంది క్యాబిన్‌మన్ కార్మికులు, 400 మంది వర్కిమెంటు కార్మికులు వగపాధింపు చర్యలకు గురికావాల్సివచ్చిందని ఆయన తెలిపారు

సమ్మెకాలంలో రైల్వేలోని ఎ. ఐ. టి. యు. సి యూనియన్లు ప్రముఖపాత్ర నిర్వహించాయి. వగపాధింపు చర్యలకు గురికాబడిన కార్మికుల్లో ఎక్కువ మంది ఈ యూనియన్లకు చెందినవారు కావడమే కారణమని ఆయన తెలిపారు.

రైల్వే పనులను వ్యతిరేకించిన ఐ. ఎన్. టి. యు. సి, ఫెడరేషన్ సభ్యత్వం కల్గిన ఇండియన్ నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్లచేత రైల్వేకార్మికులకుమద్దతుగా ఏ తీర్మానాన్ని ఆమోదింప చేయలేని దీని ఇటువంటి నిందా ప్రచారాన్ని చేయడం విడ్డూరంగా వుంది శాస్త్రవ పేచంపే సోషలిస్టు దేశాల ట్రేడ్ యూనియన్లు ప్రధాన పాత్ర వహిస్తున్న ప్రపంచ కార్మిక సమాఖ్య, ట్రాన్స్‌పోర్టు వర్కర్ల సంఘాలు రైల్వే కార్మికులకు తమ సంఘీభావాన్ని వ్యక్తం చేశాయి.

ఏహోదురో జయప్రకాశ్‌నారాయణ్ నాయకత్వం, దాని అధ్యక్షులు శ్రీ హెన్రీ డెక్ ఎ ఐ టి యు సి పైన, ఈ సమస్యపై సోవియట్ యూనియన్, ఇతర సోషలిస్టు దేశాలపైన నిందా ప్రచారాలకు పూనుకోవడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు

రైల్వే సమ్మెను వ్యతిరేకించిన ఐ ఎన్ టి యు సి, ఫెడరేషన్ సభ్యత్వం కల్గిన ఇండియన్ నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్లచేత రైల్వేకార్మికులకుమద్దతుగా ఏ తీర్మానాన్ని ఆమోదింప చేయలేని దీని ఇటువంటి నిందా ప్రచారాన్ని చేయడం విడ్డూరంగా వుంది శాస్త్రవ పేచంపే సోషలిస్టు దేశాల ట్రేడ్ యూనియన్లు ప్రధాన పాత్ర వహిస్తున్న ప్రపంచ కార్మిక సమాఖ్య, ట్రాన్స్‌పోర్టు వర్కర్ల సంఘాలు రైల్వే కార్మికులకు తమ సంఘీభావాన్ని వ్యక్తం చేశాయి.

ఏహోదురో జయప్రకాశ్‌నారాయణ్ నాయకత్వాన సాగుతున్న అభివృద్ధి నిరోధక దీనిని ధృవీకరిస్తుంది.

ఆల్ ఇండియా రైల్వేమెన్ ఫెడరేషన్ నాయకత్వం, దాని అధ్యక్షులు శ్రీ హెన్రీ డెక్ ఎ ఐ టి యు సి పైన, ఈ సమస్యపై సోవియట్ యూనియన్, ఇతర సోషలిస్టు దేశాలపైన నిందా ప్రచారాలకు పూనుకోవడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు

రైల్వే కార్మికులకు మహాసభ ప్రతినిధుల సంఘీభావం

రు. 1962 విరాళం అందజేత

తుంద్రంనగర్ (విశాఖపట్నం), డిసెంబరు 1

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి 13 వ మహాసభకు హాజరైన ప్రతినిధులు రైల్వే కార్మికసమ్మెలో పాల్గొని నగపాధింపు తర్యలకు గురైన వారికి సంఘీభావం ప్రకటిస్తూ, వారి సహాయార్థం రు. 1962 విరాళం అందార్చారు.

ఈ మొత్తాన్ని ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కమ్మారెడ్డి సత్యనారాయణ మహాసభకు హాజరై, సందేశం అందిస్తూ అగ్నేయ రైల్వే కార్మిక యూనియన్ అధ్యక్షులు శ్రీ ఇంద్రజిత్ గుప్తాకు అందజేశారు.

దాన్ని శ్రీ గుప్తా వాల్తేరు డివిజన్‌లో సహాధింపు తర్యలకు గురైన సోదరులకు అందజేశారు. ఈ మొత్తంలో వాల్తేరు డివిజన్ కార్మికులకు రు. 1800, మిగిలిన డబ్బు గుంతకల్లు డివిజన్ కార్మికులకు అందజేయడం జరుగుతుంది.

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి మహాసభలో శ్రీ ఇంద్రజిత్ గుప్తా పిలుపు

తుంద్రంనగర్ (విశాఖ), డిసెంబరు 1

మన దేశంలో రానున్న కీలకమైన కాలంలో దీర్ఘకాలిక, పోరాటానికి మితవాద అభివృద్ధి నిరోధక శక్తులు సిద్ధపడుతున్నాయి. ఈ సవాలు ఎదుర్కొనేందుకు కమ్యూనిస్టుపార్టీ సైద్ధాంతికంగా, రాజకీయంగా నిర్మాణపరంగా సర్వసన్నద్ధమై ఉండాలి అని భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ ఇంద్రజిత్ గుప్తా ఇక్కడ అన్నారు.

ప్రదేశ్ కమ్యూనిస్టుసమితి మహాసభకు అభినందనలందజేస్తూ విన్న ఆయన ప్రసంగించారు. విస్తృత ప్రజాతంత్ర ఐక్యసంఘటనకై పరిణామ ఎంతో రూపొందించడం ద్వారా అభివృద్ధి నిరోధకులను పూర్తిగా ఓడించాల్సివుంది.

విజయవాడలో జరగనున్న అఖిల భారత మహాసభకై ఇటీవల జాతీయ సమితి ముసాయిదా రాజకీయ తీర్మానంలో అభివృద్ధి నిరోధకులు నానాటికీ కొత్తరకాల రూపాలు చేపడుతున్నారని హెచ్చరించింది. అభివృద్ధి నిరోధకులను తుడిచిపెట్టేవరకూ ప్రజాతంత్ర శక్తులు విశ్రమించరాదు

ఆత్మ సంతృప్తి పనికిరాదు

బీహార్‌లో జయప్రకాశ్ అభివృద్ధి నిరోధక ఆందోళన పీడుగురిపోతూ ఉండవచ్చు గాక! దానివల్ల వామపక్ష ప్రజాతంత్ర శక్తులు ఆత్మ సంతృప్తితో ఉండడం పనికిరాదు. మన ముందున్న సవాళ్ళు, మితిమీరిన మతవులకు కారణమైన మూడు అంశాలను జాతీయ సమితి తీర్మానం పేర్కొంది

మొదటిది—అత్యంత తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్న పెట్టుబడిదారీ విధానం సర్వతోముఖాలు. మున్నెన్నడూలేని స్థాయిలో రాజీ తున్నాయి. అధికధరలు, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, అవినీతి భారంగా పెట్టుబడిదారీ వ్యవస్థ కుప్పకూలిపోనుంది.

రెండవది—సామ్రాజ్యవాదంతో ముడిపేసుకున్న గుత్తపెట్టుబడిదారీ, స్వార్థపర శక్తులు తమ సంక్షోభ భారమంతటినీ ప్రజల నెత్తినరుద్దాలని చూస్తున్నాయి గుత్తపెట్టుబడిదారీ, భూస్వామ్య వర్గాలలోని అత్యంత కరడుగట్టిన శక్తులు రాజ్యాధికారం కోసం అన్ని రకాల యత్నిస్తున్నాయి. ఒకప్పుడు ఆంధ్రలో పేర్చిన ఆందోళన ఇప్పుడు బీహార్‌లో జె పి ఆందోళన— ఇవన్నీ అభివృద్ధి నిరోధకుల వ్యూహంలో భాగాలే.

మూడవది - పాలక కాంగ్రెస్ అనుసరిస్తున్న ప్రజాతంత్ర శక్తులతో సహనిష్ఠతల తామపక్ష ప్రజాతంత్ర శక్తులను సమీకరించి ఈ సవాలు నెదుర్కొనే దారి త్రక కర్తవ్యం కమ్యూనిస్టుపార్టీపై ఉంది

మొదటి ఆంధ్రలో, తర్వాత బీహార్‌లో అభివృద్ధినిరోధకులను ప్రతిపక్షటించిన రాజకీయం పాత్రే ఏ ఆదర్శ ప్రాయమైన పాత్ర కమ్యూనిస్టుపార్టీకుంది అసలు కమ్యూనిస్టుపార్టీ, దాని చారిత్రక లేకున్నట్లయితే ఆ విధ్వంసకర ఉద్యమానికి అడ్డూ అదుపూలేకుండా పోయేది

అధికార కాంగ్రెస్‌తో పోల్చిచూస్తే కమ్యూనిస్టుపార్టీ చిన్నదే కాని అభివృద్ధి నిరోధక శక్తులను తిప్పికొట్టే దారిత్రాత్మక కార్యాన్ని అది నిర్వహించింది. ఇలా జరిగి ఉండకపోతే ఇప్పుడు పరిస్థితి మరింత క్లిష్టంగా ఉండేది

జయప్రకాశ్ తనకున్న పలుకుబడినంతా వాడి బీహార్‌లో ఏదో రకంగా గడిచిగట్టెక్కగలిగేవాడే. కాని దురదృష్టకర మేమంటే రాష్ట్రంలో బలీయమైన కమ్యూనిస్టు పార్టీని ఆయనా, అభివృద్ధినిరోధకులూ లెక్కపెట్టకపోవడం కానీవారికు ప్రజలకువ్యతిరేకంగా పోరాడి ఓడిందంటే చాన ఉండని కమ్యూనిస్టు పార్టీ నిరూపించుకుంది

పీడిత ప్రజల్లో పునాది

పీడిత వర్గాలలో కార్యకలాపాలను ఎక్కువచేసి పార్టీ ప్రజా పునాదిని విస్తరించాలి అభివృద్ధి నిరోధకుల ముప్పును ఎదుర్కొనేందుకు సరైన ఐక్యసంఘటనను ఎత్తుగడల విధానం రూపొందించాలి. పార్టీకి బలీయమైన స్వతంత్ర పునాది అవసరం. అది లేకపోతే ఐక్యసంఘటన ఎత్తుగడలు రూపొందించడం, అమలు చేయడం సాధ్యం కాదు.

రాష్ట్ర కమ్యూనిస్టు ఉద్యమ పీడుల త్యాగాలకు తగినట్టుగా ఆంధ్రప్రదేశ్ పార్టీ మహత్తర పోరాటాలతో, ప్రజా కార్యకలాపాలతో తన స్థాయిని అపారంగా పెంచుకుంది.

విజయవాడలో జరగనున్న పార్టీ అఖిల భారతమహాసభ దారిత్రాత్మకమైనసమైక్యతా మహాసభకాగలదు మనంప్రవేశించిన నూతన తరుణంలో ఎదుర్కొంటున్న కొత్త సవాళ్లు మారిన కర్తవ్యాలను ఎదుర్కొనడానికి రాజకీయంగా, నిర్మాణ పరంగా పార్టీని ఆ మహాసభ సన్నద్ధం చేస్తుంది అన్నారు.

బీహార్ పార్టీకి, కార్మిక వర్గానికి విప్లవ జేజేలు

తుంద్రంనగర్, డిసెంబరు 1

జయప్రకాశ్ నారాయణ్ నాయకత్వాన మితవాద, అభివృద్ధి నిరోధక, పాసిస్టు శక్తులు దాడిని తీవ్రంగా ప్రతిఘటించిన, ప్రమాదకరమైన కుట్రలను నమ్ము చేయలంటూ విప్లవకర, సమరశీల శక్తిని ప్రదర్శించిన బీహార్ రాష్ట్ర కమ్యూనిస్టు సమితికి, పార్టీ సభ్యులకు, ప్రజాతంత్ర శక్తులకు ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి 13 వ మహాసభ విప్లవ జేజే అందజేసింది

తమ విప్లవకర కర్తవ్యాన్ని దీక్షతో నిర్వహించడం ద్వారా దేశంలోని ప్రజాతంత్ర శక్తులను ఉత్తేజితులను చేసిన బీహార్ కార్మిక వర్గానికి, కష్టజీవులకు, ప్రజాతంత్రశక్తులకు మహాసభ విప్లవాభివాదం పంపిస్తోంది

పై విధంగా మహాసభ ఆమోదించిన తీర్మానాన్ని శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ ప్రతిపాదించారు.

ప్రజల అసంతృప్తిని వారు తెలివిగా వాడుకుంటున్నారు.

చారిత్రక పాత్ర

కాంగ్రెస్‌లోని ప్రగతిశీల శక్తులతో సహనిష్ఠతల తామపక్ష ప్రజాతంత్ర శక్తులను సమీకరించి ఈ సవాలు నెదుర్కొనే దారి త్రక కర్తవ్యం కమ్యూనిస్టుపార్టీపై ఉంది

మొదట ఆంధ్రలో, తర్వాత బీహార్‌లో అభివృద్ధినిరోధకులను ప్రతిపక్షటించిన రాజకీయం పాత్రే ఏ ఆదర్శ ప్రాయమైన పాత్ర కమ్యూనిస్టుపార్టీకుంది అసలు కమ్యూనిస్టుపార్టీ, దాని చారిత్రక లేకున్నట్లయితే ఆ విధ్వంసకర ఉద్యమానికి అడ్డూ అదుపూలేకుండా పోయేది

అధికార కాంగ్రెస్‌తో పోల్చిచూస్తే కమ్యూనిస్టుపార్టీ చిన్నదే కాని అభివృద్ధి నిరోధక శక్తులను తిప్పికొట్టే దారిత్రాత్మక కార్యాన్ని అది నిర్వహించింది. ఇలా జరిగి

డాంగే, రాజేశ్వరరావులకు అభినందనలు

లెనిన్ అవార్డు, దిమిత్రాఫ్ అవార్డు పొందిన భారత కమ్యూనిస్టుపార్టీ వైస్ చైర్మన్ శ్రీ డాంగేకు లెనిన్ అవార్డు పొందిన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆంధ్ర రాజేశ్వరరావుకు విప్లవాభినందనలు తెలుపుతూ మహాసభ తీర్మానించింది.

సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీకి, బల్గేరియా కమ్యూనిస్టుపార్టీకి కృతజ్ఞతలు తెలిపింది.

4 లక్షల వ్యవసాయ కార్మిక, 2 లక్షల రైతు సంఘ సభ్యత్వం

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి మహాసభ పిలుపు

తుంద్రంనగర్, డిసెంబరు 1

భారత కమ్యూనిస్టుపార్టీ 10 వ జాతీయ మహాసభ గౌరవార్థం జనవరి 25 నాటికి 4 లక్షల వ్యవసాయకార్మిక సంఘసభ్యత్వం, 2 లక్షల రైతుసంఘ సభ్యత్వం చేర్చాలని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి 13 వ మహాసభ విప్లవ జేజే అందజేసింది.

వివిధ జిల్లాలలో తమ కోటాలు మించి రిక్రూట్ చేసిన సభ్యత్వాన్ని పూర్తిచేసి కొత్త సాంప్రదాయాన్ని నెలకొల్పాలని మహాసభ పిలుపిస్తోంది.

"గ్రామీణ ప్రాంతాలలో ప్రజా సంఘాలను, వ్యవసాయ కార్మిక, రైతు సంఘాలను అభివృద్ధి పర్చవలసిన, బలపర్చవలసిన ప్రాముఖ్యతను పార్టీ జాతీయసమితి మళ్ళీ చెప్పింది ఈ సంఘాలకు వివిధ స్థాయిలలో కార్యకర్తలను శోధించే విషయంలోనూ గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ సభ్యులంతా కదిలి ఈ సంఘాల్లో చేరటమేగాక, విస్తృతంగా చేర్పించటంలోను భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితి తీర్మానాన్ని మహాసభ గమనించింది

జాతీయసమితి నిర్ణయాల అమలుకు పై కార్యక్రమాన్ని గ్రామీణ ప్రాంతాల్లోని పార్టీ సభ్యులంతా అమలు జరపాలని, దానికై వివిధ స్థాయిలలో పార్టీ సమితులు కార్యక్రమాన్ని రూపొందించాలని మహాసభ అడిగింది.

ప్రమాదానికి గురైన జర్నలిస్టులకు సహాయం

నల్గొండ పౌర కమిటీచే

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, డిసెంబరు 1

అక్టోబరు 2 వ తేదీన వనస్థలిపురం వద్ద రైల్వే మినిబస్ ప్రమాదంలో మరణించిన నలుగురు జర్నలిస్టులు తురగా కృష్ణమోహన్, బి. వి. ఆనంద, రంగారావు, అబ్దుల్ రజాక్ కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రు. 15 వేల చొప్పున, గాయపడిన ఆరుగురికి ఒక్కొక్కరికి రు. 4 వేల చొప్పున నల్గొండజిల్లా పౌర కమిటీ నేడు అందజేసింది.

పౌర కమిటీ అధ్యక్షులు శ్రీ జి గున్నూరావు నేటి ఉదయం నల్గొండ టౌన్ హాలులో జరిగిన సభలో పై మొత్తాలను బ్యాంక్ డ్రాఫ్ట్ అందజేశారు.

రోడ్డు వెంట వెళుతూ మినిబస్ క్రింద పడి చనిపోయిన వారి కుటుంబానికి రు. 2 వేలు, చనిపోయిన మినిబస్ డ్రైవర్ కుటుంబానికి రు. 2 వేలు యిచ్చారు.

ప్రమాదం జరిగినరోజున రక్తదానం చేసిన పోలీసులకు ఒక్కొక్కరికి రు. 116లు అందజేశారు.

సభకు జిల్లా కలెక్టరు శ్రీ పి. పి. నిలియమ్స్ అధ్యక్షత వహించారు.

పౌర కమిటీ కార్యదర్శి శ్రీ బండి నారాయణ పలువురికు స్వాగతం చెప్పారు. పోలీసు సూపరింటెండెంటు శ్రీ జి గున్నూరావు మాట్లాడుతూ ప్రమాదం జరిగిన 60 రోజులు తరువాత నల్గొండ జిల్లా ప్రజలు ఉదారత శక్తిగా యీ సహాయాన్ని అందజేస్తున్నారని అన్నారు

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ అధ్యక్షులు శ్రీ బి. నాగేశ్వరరావు మాట్లాడుతూ జర్నలిస్టులకు సహాయం

(మిగతా 2 వ పేజీలో)

భారత - జి.డి.ఆర్.ల మధ్య సంయుక్త కమిషన్

ఒప్పందంపై సంతకాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 1

భారత్ తూర్పు జర్మనీల మధ్య ఆర్థిక సంబంధాలను పటిష్ఠం చేసేందుకు సంయుక్త కమిషన్ ఏర్పరచబడింది:

విదేశాంగశాఖ డిప్యూటీ మంత్రి బిసిన్ పాల్‌దాస్, తూర్పుజర్మనీ ప్రధాన కార్యదర్శి కార్ల్‌గ్రెస్‌హాల్ ఈ విషయమై నేడు ఒప్పందంపై సంతకాలు చేశారు భారత ప్రధాని శ్రీమతిగాంధీ తూర్పుజర్మనీ ప్రధాని హింధర్మన్‌ల సమక్షంలో సంతకాలు జరిగాయి. అనంతరం హింధర్మన్ అగ్రా వెళ్ళారు.

ఢిల్లీలో భారత్ ఏర్పరచుకున్న సంయుక్త కమిషన్‌లో ఇది నాల్గవదవది. తూర్పు యూరప్‌లో అన్న సోషలిస్టు దేశాలతోనూ భారత్‌కు ఇలాంటి సంఘాలున్నాయి భారత్ సంయుక్త కమిషన్ ఏర్పరచుకున్న తూర్పు యూరప్ దేశాల్లో తూర్పు జర్మనీ చిట్ట చివరిది.

భారత విధానానికి తోడ్పాటు

"దక్షిణాసియా, ఉపఖండంలో సంక్లిష్ట సమస్యలపై మాకిద్దరు మరింత అవగాహన ఏర్పరచింది" అని భారత నాయకులతో యిక్కడ తర్వాత అనంతరం తూర్పుజర్మనీ ప్రధాని హింధర్మన్ అన్నారు

పొరుగు దేశాలపట్ల భారతదేశ శాంతి విధానానికి తమ దేశం మరింత సాయం అందించేందుకు తోడ్పడ గలదన్నారు.

భారత పై మానికదలానికి చెందినప్రత్యేక విమానంలో ఆయన అగ్రా బయలుదేరే ముందు ఈ విషయం చెప్పారు:

"రాజా మంచి అభిప్రాయాలతో ఇక్కడి నుండిమాదేశం తిరిగివెళ్తున్నాం ఎందుకంటే మాపట్ల ఇక్కడ ఎంతో శ్రద్ధ చూపబడింది" అన్నారు. ద్విపక్ష, అంతర్జాతీయ సమస్యలపై తర్వాత అత్యంత సుహృద్భావ వాతావరణంలో జరిగాయని తెలిపారు

చివరి కోర్కె

భారత రాజధాని వదిలేముందుగా శ్రీమతి గాంధీ ఆరోగ్యంగా ఉండాలని హింధర్మన్ అన్నారు.

విమానం ఎక్కేముందు ఢిల్లీ తివాసీ పరిచిన వేదికపై మాట్లాడుతూ, "ముగింపుగా నా చివరికోర్కె నెరవేర్చండి, శ్రీమతి గాంధీ ఎప్పుడూ మంచి ఆరోగ్యంగా ఉండాలి మహత్తర భారత ప్రజల ప్రయోజనాలకు మన రెండు స్నేహపూర్వక దేశాలమధ్య మరింత సన్నిహిత సంబంధం అభివృద్ధికి ఆమె సర్వదా జరుపుతుందని కాబట్టి అన్నారు.

రాజేశ్వరరావు ప్రభృతుల చర్చలు

తూర్పుజర్మనీ ప్రధాని హింధర్మన్‌తో భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆంధ్ర రాజేశ్వరరావు, కమ్యూనిస్టు నాయకులు శ్రీ భూపేష్‌గుప్తా, శ్రీ ఎస్. జి సర్దేశాయ్ నిన్న యిక్కడ చర్చలు జరిపారు.

తూర్పుజర్మనీ రాయబార నివాస గృహంలో చర్చలు జరిగాయి రెండుపార్టీల ద్విపక్ష సంబంధాలు, పరస్పర ప్రయోజనం గల అంశాల గురించి తర్వ జరిగిందని కమ్యూనిస్టుపార్టీ ప్రకటించాడు

తూర్పుజర్మనీ సోషలిస్టు యూనిటీపార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడి స్థాయిలో హింధర్మన్‌తో చర్చలు సాగాయి

హింధర్మన్ హైద్రాబాద్ రాక

హైదరాబాద్, డిసెంబరు 1

తూర్పు జర్మనీ ప్రధాని హింధర్మన్, శ్రీమతి హింధర్మన్ ప్రత్యేక విమానంలో నేడక్కడికి వచ్చారు.

విమానాశ్రయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జె వెంగళరావు, ఆయన మంత్రివర్గ సభ్యులు, ఉప్పలూరికాబుడు, అనధికారుడు ఆయనకు స్వాగతం చెప్పారు

జీవితావసర వస్తువుల టోకువ్యాపారం స్వాధీనం

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి మహాసభ తీర్మానం

తుంద్రంనగర్ (విశాఖ), డిసెంబరు 1

అధికధరల భారాన్ని కొంతైనా తగ్గించడానికి నిత్యజీవితావసర వస్తువుల, ఆహార ధాన్యాల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి 13 వ మహాసభ నేడిక్కడ ఒక తీర్మానంలో డిమాండ్ చేసింది.

ప్రదేశ్ రైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు తీర్మానాన్ని ప్రతిపాదించారు. తీర్మానంలో ఇలావుంది:

1. జీవితావసర వస్తువుల ధరలు ముఖ్యంగా ఆహారధాన్యాలు, ఆహారపదార్థుల ధరలు కారాస్థాయి సందుకొన్నాయి. మన దేశంలో స్వాతంత్ర్యానంతరం కనివిని ఎరగని, ఆర్థిక సంక్షోభ పరిస్థితులు ఏర్పడినవి మన రాష్ట్రములోని, సామాన్య ప్రజానీకము ముఖ్యంగా దారిద్ర్య రేఖకు క్రిందగానున్న 42 శాతం శ్రమజీవులు ముంచుకొస్తున్న ఈ అధిక ధరల కాటికి తట్టుకోలేక ప్రాణాలు భారాన్ని హెయినాలక కృంగిపోతున్నారు. ఈ నిస్పృష్ట సంకట పరిస్థితి నుండి బయటపడే మార్గాంతరాలై ఆలోచిస్తున్నారు.

మార్కెట్టులోకు రోజులోముతకబియ్యం కిలో రెండు రూపాయలకు దొరకగా సన్నబియ్యం కిలో రెండున్నర నుండి మూడు రూపాయల వరకు అమ్మబడుతున్నాయి అయిదు రూపాయలకు కిలో పప్పు అమ్మబడుతున్నది. గత రెండు నెలలుగా దొంగ పద్ధతుల రవాణాచేసే వారిపై అంతరంగిక భద్రతా చట్టం క్రింద తగినమంజూర్ తర్యలు తీసుకోవడం, ధరల నియంత్రణ సవ్రక్రమంగా గత అయిదు అరు వారాలుగా తగ్గుతున్న ధరలు కిలోకు తగ్గుముఖం పట్టినాయని, యిక ధరల తిరోగమనం ప్రారంభమైందని ప్రభుత్వవర్గాలు అల్పసంతోషంతో చేస్తున్న ప్రకటనలకు ఎలాంటి ఆధారం లేదు కారణం పట్టిన తమ పెట్టుబడిదారీ సంతాలో హోరెత్తిన మార్పులు వ్యవస్థా పూర్వకమయిన హద్దులు చేయకపోతే, కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు యీ ఆర్థిక సంక్షోభ భారాన్ని శ్రమజీవుల భుజాలపైకి నెట్టజూస్తున్నాయి వేలకు స్తంభన తట్టాలి

(మిగతా 2వ పేజీలో)

సుచేత కృపలానీ మృతి

న్యూఢిల్లీ, డిసెంబరు 1

ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీమతి సుచేత కృపలానీ నేటి ఉదయం ఇక్కడ గుండెపోటుతో మరణించారు.

ఆమె వయసు 67 సంవత్సరాలు. గత రాత్రి 2 గంటలకు అస్వస్థతలో చేర్చగా ఉదయం 8.20 గంటలకు ఆమె చనిపోయారు

ప్రధాని సంతాపం

శ్రీమతి సుచేత కృపలానీ "అరుదైన భారత్‌లోని మహత్తర మహిళల్లో ఒకరు" అని ప్రధాని శ్రీమతి గాంధీ అన్నారు

ఆమె మరణవార్త విని దిగ్భ్రమ చెందానని తెలిపారు నిర్మాతగా, నిర్వాహకురాలిగా తన సామర్థ్యం, పేదలతోఆమె జాతి జీవనంపై ముద్ర వేశారన్నారు అదార్య కృపలానీకి సానుభూతి తెలిపారు

తిరిగి తలెత్తుతున్న స్మగ్లింగ్

న్యూఢిల్లీ, డిసెంబరు 1

కొన్ని ముఖ్యనగరాలలో తిరిగి స్మగ్లింగ్ కార్యకలాపాలు ప్రారంభమవుతున్నట్లు యు ఎస్ ఐ. సర్వేలో వెల్లడైంది

కొంతమంది స్మగ్లర్ల విడుదలకు ఇటీవల హైకోర్టులు ఇచ్చిన తీర్పులు కారణంగా స్మగ్లింగ్ కార్యకలాపాలు తిరిగి తలెత్తాయని సర్వేలో వెల్లడించారు.

రైల్వే కార్మికులకు మహాసభ ప్రతినిధుల సంఘీభావం

రు. 1962 విరాళం అందజేత

తుంద్రంనగర్ (విశాఖపట్నం), డిసెంబరు 1

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి 13 వ మహాసభకు హాజరైన ప్రతినిధులు రైల్వే కార్మికసమ్మెలో పాల్గొని నగపాధింపు తర్యలకు గురైన వారికి సంఘీభావం ప్రకటిస్తూ, వారి సహాయార్థం రు. 1962 విరాళం అందార్చారు.

ఈ మొత్తాన్ని ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కమ్మారెడ్డి సత్యనారాయణ మహాసభకు హాజరై, సందేశం అందిస్తూ అగ్నేయ రైల్వే కార్మిక యూనియన్ అధ్యక్షులు శ్రీ ఇంద్రజిత్ గుప్తాకు అందజేశారు.

దాన్ని శ్రీ గుప్తా వాల్తేరు డివిజన్‌లో సహాధింపు తర్యలకు గురైన సోదరులకు అందజేశారు. ఈ మొత్తంలో వాల్తేరు డివిజన్ కార్మికులకు రు. 1800, మిగిలిన డబ్బు గుంతకల్లు డివిజన్ కార్మికులకు అందజేయడం జరుగుతుంది.

షిప్‌యార్డ్ కార్మికులకు తోడ్పాటు

హిందుస్థాన్ షిప్‌యార్డు యాజమాన్యం తొలగించిన శ్రీ పోతరాజును వెంటనే తిరిగి పనిలోకి తీసుకోవాలని మరో తీర్మానంలో మహాసభ డిమాండ్ చేసింది.

కార్మికుల దహనాలకు విరాళాల దీక్షలకు, వారి డిమాండ్లకు పూర్తి తోడ్పాటును ప్రకటించింది

40 వేల గృహాల నిర్మాణం పూర్తి

కేరళలో లక్ష గృహాల నిర్మాణ పథకంలో

కొట్టాయం, డిసెంబరు 1

కేరళలో నిర్మింపబడుతూ వున్న లక్ష గృహాల నిర్మాణం పథకంలో యిప్పటికి 40 వేల గృహాల నిర్మాణంపూర్తియయిందని కేరళ రాష్ట్ర గృహనిర్మాణశాఖ మంత్రి శ్రీ యం. యన్. గోవిందన్‌నాయర్ విన్న తెలియజేశారు పట్టణం సందాయితీ సమితిలో నిర్మింపబడ్డ గృహాలను పేదలకు అందజేస్తూ వున్న సందర్భంలో జరిగిన సభలో ఆయన ప్రసంగిస్తూ పై విషయాలను తెలియజేశారు.

చౌక ధరలకు నాణ్యమైన బట్టలు

రోజువారీ వాడుకకు—టుల్లులు, కోరాలు, లాంగ్‌క్లాత్‌లు, తెలుపు, కాకి, బ్లూ డ్రిల్లులు కొస్చెంట్లు, షర్టింగులు, కోటింగులు చొప్పులు, చీరలు, సరసమైన మిల్లు ధరలకు లభించును.

లక్ష్మి జనరల్ స్టోర్స్

బీసెంటురోడు విజయవాడ-2.

నిర్యాణము

విద్యాదాత, యాదవ హైస్కూలు, యాదవ హాస్టలు నిర్మాత, ఆంధ్రప్రదేశ్ యాదవసంఘ

విశాలాంధ్ర

1974 డిశంబరు 2 సోమవారం

వాణిజ్య సంబంధాలు పునరుద్ధరణ

భారత-పాకిస్తాన్ మధ్య తిరిగి మామూలు సంబంధాల ఏర్పాటుకై సాగుతున్న ప్రయత్నంలో నిన్న ఉభయదేశాల మధ్య వాణిజ్య సంబంధాల పునరుద్ధరణపై జరిగిన ఒప్పందం ఒక ముందడుగు, 1965 యుద్ధానంతరం అమలులో వున్న వాణిజ్య నిషేధం డిసెంబరు 7తో తొలగిపోతుంది. ప్రస్తుతానికి ప్రభుత్వ స్థాయిలో వాణిజ్యం పునఃప్రారంభ మవుతుంది.

1972 సిమ్లా ఒప్పందం ప్రకారం, మెట్టు మెట్టుగా ఉభయదేశాలమధ్య మామూలు సంబంధాల పునరుద్ధరణ జరగాలి. ఈ దిశగా ఇప్పటికే కొన్ని ఒప్పందాలు జరిగాయి. తంతితపాలా, ప్రయాణ సౌకర్యాల పునరుద్ధరణపై గత సెప్టెంబరులో అట్టి ఒప్పందం ఒకటి జరిగింది. విమానయానం పునరుద్ధరణ, సాంస్కృతిక బృందాల, ప్రదర్శనల మార్పిడి అపై గతంలో జరిగిన సంభాషణలు విఫలమవటంతో అట్టి ఒప్పందం ఇంకా జరుగవలసి ఉంది.

భారత, పాకిస్తాన్ దేశాలు పొరుగుదేశాలు కావడం, 27 సంవత్సరాల క్రితంవరకు ఒకే దేశంగా ఉండటం, ఆ తరువాత దేశవిభజన జరిగినా కుటుంబ, సాంఘిక సంబంధాలు, యింకా కొనసాగటం కారణంగా ఉభయదేశాలమధ్య మామూలు సంబంధాల పునరుద్ధరణకై సహజంగానే ఉభయ దేశాల ప్రజలు ఎంతో ఆతురత చూపుతున్నారు. నిన్న జరిగిన వాణిజ్య ఒప్పందంతో ఉభయదేశాలు పరస్పర ప్రయోజనకరమైన, లాభసాటియైన వ్యాపారాన్ని సాగించవచ్చు. పాకిస్తాన్‌కు కావలసిన ఇనుపరాయి, రైల్వేసామాగ్రి, టీ వగైరా భారతదేశం సప్లయి చేస్తుంది. భారత్‌కు కావలసిన పత్తి, సహజవాయువులు పాకిస్తాన్ సప్లయిచేస్తుంది.

ఈ డిసెంబరు నెలలోనే, నౌకా, రైల్వే సంబంధాల పునరుద్ధరణపై చర్చలు ప్రారంభం కానున్నాయని ఉభయ వాణిజ్య ప్రతినిధి వర్గాలు ప్రకటించాయి. ఉభయదేశాలకు కొరతగా ఉన్న వస్తువులు సుదూర దేశాల నుండి దిగుమతి చేసుకుంటుండటంతో రవాణా ఖర్చు పెద్ద మొత్తాలలో భరించవలసి వస్తూంది అందుచేత నౌకా, రైల్వే సంబంధాల పునరుద్ధరణ ఉభయదేశాల వాణిజ్యాభివృద్ధికి, ప్రయోజనాలకు తక్షణావసరం.

తాత్కాలికప్రాతిపదికపై డాక్టర్ పోస్‌ల భర్తీ

ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, నవంబరు 30

ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ఆస్పత్రులలో డాక్టర్ పోస్టులకు 1000 కాళీలను శాశ్వతిక ప్రాతిపదికపై భర్తీ చేయటం జరుగుతుందని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కె రాజమల్లు తెలిపి చేశారు.

కరువు బాధిత రాష్ట్రాలకు సాయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 1

వరదలు, కరువుకు గురైన రాష్ట్రాలకు వ్యవసాయ పెట్టుబడులు విముక్తం ఎత్తివేసిన ఋణాల క్రింద మొత్తం రు 56 29 కోట్లు కేంద్ర ప్రభుత్వం మంజూరుచేసింది.

అధికారుల నివేదిక ప్రకారం 7రాష్ట్రాలలో 91 జిల్లాలు కరువుకు, 4 రాష్ట్రాల్లో 52 జిల్లాలు వరదలకు గురైనాయి. అస్సాం, బీహార్, గుజరాత్, హరియానా, మధ్యప్రదేశ్, ఒరిస్సా, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, పశ్చిమబెంగాల్ కూడా నష్టపడిన రాష్ట్రాలలో వున్నాయి

ఈ రాష్ట్రాల్లో నష్టపోయిన కేంద్ర ఋణాలకు వ్యవసాయ కార్యక్రమాలపై శ్రద్ధ వహించాలి ఇందుకు ముఖ్యంగా గోధుమ రాబీ పంటకు ఎరువులు సంబంధించిన కార్యక్రమాలను రూపొందించాలని రాష్ట్రాలకు సలహా ఇవ్వడం జరిగింది.

అస్సాంలో కామరూప్, గోపాల్‌పుర జిల్లాల్లో బ్రహ్మపుత్ర, దాని ఉపనదుల కరదలవల్ల పంటలకు తీవ్ర నష్టం సంభవించింది

వరదల మూలంగా బ్రహ్మపుత్ర, దాని ఉపనదులకు 21 చోట్ల గండ్లుపడ్డాయి 35 రోడ్డు వంతెనలు కొట్టుకొని పోయాయి.

సెప్టెంబరు వరకు రాష్ట్రప్రభుత్వం రు 15 లక్షల సహాయక కార్యక్రమాలకు మంజూరు చేసింది. దానికితోడు రు 12.5 లక్షలు నూనె, విత్తనాలు కొనుగోలుకు, రు. 5 20 లక్షలు వైద్య సహాయాలకు, మంచినీటి సౌకర్యాలకు మంజూరు చేసింది.

బీహార్‌లో వరదలవలన 15 జిల్లాల్లో నష్టం జరిగింది దర్బాంగ, మధుబని సమస్తిపూర్ ప్రాంతంలో దాదాపు 7 44 లక్షల హెక్టార్లు వరదముంపుకు గురైనాయి

ప్రభుత్వం రు 78 12 లక్షలు సహాయక కార్యక్రమాలక్రింద, రు. 87 85 లక్షలు రక్షాశాఖ ఋణాలక్రింద రు 27 30 లక్షలు కార్మిక ఉపాధి పథకాల క్రింద మంజూరు చేసింది.

గుజరాత్ అనేక ప్రాంతాల్లో అనావృష్టి పరిస్థితి ఏర్పడింది. ఇటీవల కురిసిన వర్షాలు

సహాయం

(1వ పేజీ తరువాయి)

చేస్తున్న పౌర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ప్రమాదం జరిగిన రోజున నిర్విరామ కృషి చేసిన డాక్టర్లకు,నర్సులకు కృతజ్ఞతలు చెప్పారు

రక్తదానం చేసిన పోలీసులకు ఏ టి ఐ రిపోర్టర్లు శ్రీ మృత్యుంజయం పూలదండలు వేశారు

పౌర కమిటీ సభ్యులు శ్రీయుతులు పి వి. రంగారావు, రంగనాయకులు మాట్లాడుతూ దాతలకు కృతజ్ఞతలు చెప్పారు.

ఖమ్మం అడవుల్లో ఉగ్రవాది కాల్చివేత

హైదరాబాద్, నవంబరు 30

ఖమ్మంజిల్లా అడవులలో పోలీసులకు, ఉగ్రవాదులకు నిన్న జరిగిన పోరాటంలో ఉగ్రవాదదళ నాయకుడు శ్రీ కాంతన్నకార్య శ్రీమతి పద్మక్క మరణించినట్లు నేడిక్కడ అధికార ప్రకటనలో తెలియచేయ బడింది

పోలీసులు గాలింపు కార్యక్రమం జరుపుతుండగా ఉగ్రవాదులు వారిపై కాల్పులు జరిపారని, బుల్లెట్ గాయం తగిలిన పద్మక్క అక్కడికక్కడే మరణించిందని, మిగిలిన దళ సభ్యులు పారిపోయారని ఆ ప్రకటన తెలిపింది.

పోరాటం జరిగిన చోట ఒక తుపాకి ప్రేలుడు పదార్థాలు, రేడియో కనుగొనబడినట్లు ఆ ప్రకటనలో పేర్కొనబడింది

ఈ కాల్పులలో ఇద్దరు మరణించారని పి. టి. ఐ తెలుపుతూంది.

భారత్‌కు అమెరికాచే 3 లక్షల టన్నుల గోధుమ

వాషింగ్టన్, నవంబర్ 30

కారణాలకు 3 లక్షల టన్నుల గోధుమను అమెరికా సంపగలదని వ్యవసాయ శాఖ అధికారి గత రాత్రి ఇక్కడ చెప్పారు.

55 మిలియన్ డాలర్ల విలువగల ఈ గోధుమను తక్షణ సరఫరాకు దీర్ఘ కాలికంగా భారత్ తీసుకుంటున్నది

1971 భారత పాక్ యుద్ధం సందర్భంగా రద్దయిన 'శాంతికోసం ఆహారం' కార్యక్రమం తిరిగి ప్రారంభం కానుంది

వరద నివారణకోసం కొరత కొంతవరకు తీరింది ఎద్దన, ఎల్లెప్రాంతాల్లో మంచి నీటి పరిస్థితి మెరుగుపడింది కొన్ని ప్రాంతాల్లో రాబీ పంట మెరుగయ్యే అవకాశాలు కల్పిస్తున్నాయి.

జనసంఘ్ చే ఐక్య ప్రతిపక్షం ఏర్పాటు యత్నం

అమృత్సర్, నవంబరు 30

బీహార్‌లో జయప్రకాశ్ నిర్వహిస్తున్న ఉద్యమాన్ని బలపరిచే ప్రతిపక్ష పార్టీలు త్వరలో పార్లమెంటులో ఐక్య పక్షంగా వ్యవహరించే అవకాశం కలదని జనసంఘ్ నాయకుడు శ్రీ ఎ బి. వాజ్‌పాయ్ నేడిక్కడ ప్రకటించాడు.

జనసంఘ్ కేంద్ర కార్యవర్గ తీర్మానాలను ఆయన పత్రికలకు విడుదల చేశాడు.

జయప్రకాశ్‌ను బలపరిచే ప్రతిపక్షాలు పార్లమెంట్‌లో ఒకే పార్టీగా వ్యవహరించాలని జనసంఘ్ కార్యవర్గం నేడుకోరింది ఇందుకవసరమైన ప్రయత్నాలు చెయ్యటానికి శ్రీ వాజపాయ్‌కు అధికారం యిచ్చింది

పార్లమెంట్‌లో ఆ పక్షాలు ఒకే పేరుతో, ఒకే విధమైన కనీస కార్యక్రమంతో ఒకే నాయకుడి నాయకత్వంక్రింద పనిచేయగలవని శ్రీ వాజపాయ్ తెలిపారు. ఇందుకు సంబంధించి సోషలిస్టుపార్టీ, నిండికేట్, భారతీయ లోక్‌దళ్ నాయకులతో గత కొద్ది రోజులుగా సంప్రదిస్తున్నా మన్నాడు

తర్వాలు చాలా ప్రోత్సాహకరంగా వున్నాయని, అయితే ఆ పార్టీల జాతీయ కార్యవర్గాలు యీ ప్రతిపాదనను పరిశీలించవలసి వుంటన్నాడు.

మార్క్సిస్టు పార్టీ, డి. యం. కె అకాలీదళ్, మహావిదర్భ సమితి పార్టీలతో, కొంతమంది యిండిపెండెంటు పార్లమెంటు సభ్యులతో తాను యీ ప్రతిపాదన గూర్చి త్వరలో చర్చలు జరపనున్నట్లు శ్రీ వాజపాయ్ వెల్లడించాడు.

కమ్యూనిస్టుపార్టీ యీ ఐక్యపక్షంలో చేరుతుందని తాము ఆశించటంలేదని అనటం ఆ పార్టీలో చర్చలు జరిపే ప్రశ్న లేదని చెప్పాడు. తమ ప్రతిపాదనను మార్క్సిస్టు పార్టీ ఇచ్చిరంగా ఆమోదిస్తుందని చెప్పలేనన్నాడు ఐక్య పక్షంలో 68 మంది లోక్‌సభ సభ్యులుండగలరని అది గుర్తించు పొందే ప్రతిపక్షం కాగలదని ఆశిస్తున్నా మన్నాడు

మహత్తర కూటమి ఏర్పాటుకు యిదివరాంది కానున్నదా అని ఒక విలేకరి ప్రశ్నించగా "కాంగ్రెస్, కమ్యూనిస్టు ఉమ్మడి అభ్యర్థులను నేడుగా ప్రజల అభ్యర్థులచేత ఓడించటం" తమ ఆశయమని చెప్పాడు

ఐక్య పక్షంలో చేరే పార్టీలు తమ స్వంత విధానాలను కలిగి ఉంటాయని, అయితే ఐక్య పక్షానికి కనీస కార్యక్రమం వుండగలదని చెప్పాడు.

షిండర్మన్‌కు పౌర సన్మానం

న్యూఢిల్లీ, నవంబరు 30

తూర్పు జర్మనీ ప్రధాన మంత్రి షిండర్మన్‌కు ఎర్రకోటలో నేడు పౌర సన్మానం జరిగింది

భారత, తూర్పు జర్మనీ సంయుక్త కమిషన్‌కు రుణ రూపం యివ్వబడింది రేపు ఉదయం సంతకాలు జరుగుతాయి

హైదరాబాద్ జట్టుచే 7 వికెట్లకు 202 పరుగులు

విజయవాడ, డిసెంబరు 1

ఆంధ్ర హైదరాబాద్ జట్టుమధ్య ఇక్కడ జరుగుతున్న రంజీట్రోఫీ క్రికెట్ పోటీలో రెండవరోజు నేడు ఆట ముగిసే సమయానికి హైదరాబాద్ జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్లు నష్టానికి 202 పరుగులు చేసింది మొదటి ఇన్నింగ్స్‌లో 9 వికెట్లకు 282 పరుగులుచేసి డిక్లేర్ చేసిన విషయం పాఠకులకు విదితమే

అంతకుముందు ఆంధ్ర జట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో టీ విరామసమయానికి 35 మిషాలముందుగా 188 పరుగులకు అలౌటు అయింది.

పెసిడెంటు జట్టుచే 244 పరుగులకు డిక్లేర్

జైపూర్, డిసెంబరు 1

వెస్టిండీస్ ప్రెసిడెంటు XI జట్టుమధ్య ఇక్కడ జరుగుతున్న క్రికెట్ పోటీలో ప్రెసిడెంట్ జట్టు ఆట ముగిసే సమయానికి 30 మిషాల ముందుగా అయిదు వికెట్లకు 244 పరుగులుచేసి తన మొదటి ఇన్నింగ్సు డిక్లేర్ చేసింది

మొదటి ఇన్నింగ్సులో 9 వికెట్లకు 226 పరుగులుచేసిన వెస్టిండీస్ జట్టు నేడు రెండవ ఇన్నింగ్స్‌లో ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టం లేకుండా 13 పరుగులు చేసింది

ప్రెసిడెంటు జట్టులోని పార్థసారథి శర్మ 83 పరుగులు చేయటం నేడు ఆటలోని విశేషం

జాతీయ ఛాంపియన్‌గా ఆనంద్ అమృతరాజ్

కలకత్తా డిసెంబరు 1

ఇక్కడి జరుగుతున్న లాన్ టెన్నిస్ జాతీయ ఛాంపియన్ షిప్ పోటీలో పురుషుల సింగిల్స్ ఫైనల్స్‌లో ఆనంద్ అమృతరాజ్ తన సోదరుడు విజయ్ అమృతరాజ్‌పై 6-4 8 6 స్కోరుతో ఓడించి ఛాంపియన్ షిప్‌ను గెలుచుకున్నాడు

డబుల్స్ ఫైనల్స్‌లో అమృతరాజ్ సోదరులు ప్రేమ్‌జిత్‌లాల్, జయదీప్ ముఖర్జీలను 6-4, 6-3 స్కోరుతో ఓడించారు.

జయప్రకాశ్‌కు పోటీ ఉద్యమం

యన్. జి. గోరే విమర్శ

హైదరాబాద్, నవంబరు 30

జయప్రకాశ్‌ను విమర్శిస్తున్న వారు, ఆయన విదేశీయులతోనూ, విపక్షాలతోనూ పోటీ ఉద్యమాన్ని నిర్వహించేవారు వారంతట వారే మోసపోతున్నారని సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ యన్ జి గోరే నేడిక్కడ అన్నాడు.

దేశంలో ప్రస్తుతం ఒక యుగం ముగిసి, కొత్త యుగం ప్రారంభం కాబోతూంది. పార్లమెంటరీవద్ధతి, పంచవర్ష ప్రణాళికలు, న్యాయస్థానాలవాత్ర మొదలయినవన్నీ నూతన సమస్యల వత్తిడుల క్రింద కూలిపోతున్నవని, అన్ని రాష్ట్రాల ప్రజలలోనూ వింతైన అసంతృప్తి వుందని అయనన్నాడు.

అక్కడక్కడ కొన్ని మార్పులు, చేర్పులతో నూతన పరిస్థితిని అధిగమించ వచ్చని కొందరు భావిస్తున్నారు ఈ మొత్తం పద్ధతిని పూర్తిగా మార్చివేయాలని మరికొందరు కోరుతున్నారు ఈ రెండవ వర్గానికి జయప్రకాశ్ నాయకత్వం వహిస్తున్నారని అయన చెప్పాడు.

ఎగుమతుల పెంపుకై విజ్ఞప్తి

బొంబాయి, నవంబరు 29

ఎగుమతులను సత్వరమే అభివృద్ధి చేయ దానికి కావలసిన అన్ని చర్యలు తీసుకోవాలని, ఎగుమతులు పెంపును జాతీయ కార్యక్రమంగా గుర్తించాలని ఆర్థికమంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం నేడిక్కడ విజ్ఞప్తి చేశారు

ఇండియన్ అష్వర్ ఫైటర్స్ సొసైటీ 22 వ వార్షికోత్సవ సమావేశంలో మాట్లాడుతూ అయన అలా కోరాడు.

పంచదార ఫ్యాక్టరీ ఏర్పాటుకు లైసెన్స్

హైద్రాబాద్, నవంబరు 29

తూర్పుగోదావరిజిల్లా బూనగిరిపూడివద్ద రోజుకు 1250 టన్నుల ఉత్పత్తి శక్తిగల పంచదార ఫ్యాక్టరీని ఏర్పాటు చేయటానికి ఏలేరు సహకార పంచదార మిల్లుకు కేంద్ర ప్రభుత్వం లైసెన్సు యిచ్చిందని అధికార యంత్రంగా తెలిసి వచ్చింది

విద్యుత్ బోర్డు యాజమాన్యం, కార్మిక చర్చలు

హైద్రాబాదు, నవంబరు 30

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ బోర్డు యాజమాన్యం - ఉద్యోగుల ప్రతినిధుల మధ్య నేడిక్కడ ప్రాథమిక చర్చలు ప్రారంభ మయ్యాయి

ఉద్యోగులు సమ్మె హెచ్చరిక, సమ్మెను నిషేధిస్తూ ప్రభుత్వం ప్రకటించిన పరిస్థితిలో కార్మికశాఖ జాయింట్ కమిషనర్ శ్రీ యన్. యం మోస్వీ ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు నేటి సమావేశంలో యాజమాన్యం తరపున శ్రీ జి వెంకటేశ్వర్లు వర్కర్స్ యూనియన్ తరపున అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీ జి ఈశ్వర్, శ్రీ అబ్దుల్ రసూల్‌లు పాల్గొన్నారు.

డిసెంబరు 5 వ తిరిగి చర్చలు జరుగుతాయి అ తర్వాతలో సమ్మె నోటీసు యిచ్చిన నాలుగు కేంద్ర అధికారసంఘాల ప్రతినిధులు పాల్గొంటారు.

కావేరి జలాల పరిష్కారం వాయిదా

న్యూఢిల్లీ, నవంబరు 30

కేరళ కర్ణాటక, తమిళనాడు ముఖ్యమంత్రులు మరోసారి తర్చలు జరిపిన అనంతరమే కావేరి నదీ జలాల సమస్య పరిష్కారం కాగలదని నేటి సాయంత్రం స్పష్టమయింది.

'కావేరి లోయ సంఘం' ఏర్పాటుకు ముఖ్యమంత్రులు అంగీకరించారని, దీని వలన నదీ జలాల సమస్య దాదాపుగా పరిష్కారం మయిందని గత రాత్రి వార్తలు తెల్పాయి అయితే కేంద్ర ప్రతినిధి, తమిళనాడు, కేరళ, కర్ణాటక ముఖ్యమంత్రుల ప్రకటనలు నేడు యిందుకు విరుద్ధంగా వెల్లడ్డాయి. కర్ణాటక ముఖ్యమంత్రి దేవరాజ్ ఉర్సు నేడు యిక్కడే వున్నాడు. కేరళ తమిళనాడు ముఖ్యమంత్రులు తమ రాజధానులకు నేటి ఉదయం వెళ్ళిపోయారు

కావేరీలోయ అభివృద్ధి సంఘం' ముసాయిదాను మరోసారి ఎరిపీలించి తర్వాతనే సంతకాలు జరిగగలవని ముగ్గురు ముఖ్యమంత్రులు ప్రకటనలు తెల్పాయి.

కాము మరోసారి కలుసుకోనవలసి ఉన్నదని శ్రీ ఉర్సు ప్రకటించాడు. ముసాయిదాకు తుదిరూపం యివ్వటంలో కొన్ని యిబ్బందులు ఎదురయ్యాయని శ్రీ కరుణానిధి చెప్పాడు తుది ఒప్పందం ఏదీ జరగలేదని శ్రీ అచ్యుతమేనన్ స్పష్టం చేశారు అభిప్రాయ భేదాలు చాలవరకు తగ్గాయన్నారు.

రు. 20 లక్షలవిలువైన ధాన్యం వెలికితీత

రాయపూర్ నవంబరు 30

మధ్యప్రదేశ్ అధికారులు గత రెండు రోజులలో రు 20 లక్షల విలువైన ధాన్యం దొంగ విల్వంను వెలికి తీశారు.

మహాసభ తీర్మానాలు

(1 వ పేజీ తరువాయి)

ద్వారా, ప్రభుత్వపు ఆదాయాలకు మరింత కోతబెట్ట జూస్తున్నాయి అశేషంగా మన్న సామాన్య ప్రజల కొనుగోలు శక్తిని మరింతగా తగ్గించి ధరలను తగ్గించాలనేదుష్టప్రయత్నానికిపూనుకున్నాయి వ్యవసాయోత్పత్తిలో ప్రధానభాగస్వాములయిన సామాన్య రైతాంగమునకుగిట్టుబాటుధరలు, ఆర్థిక వనరులుపనూరుకుండా వ్యవసాయోత్పత్తులు పెంచాలనే కృషిని ప్రయత్నం చేస్తున్నవిగత సంవత్సరకాలంలో వ్యవసాయోత్పత్తుల ధరలు 50 శాతం పెరిగినా ఆహార ధాన్యాల వ్యాపార పంటలకు గిట్టుబాటు ధరలు నిర్ణయించి మద్దతుధరాలు పేర్కొని వ్యాపారం నుండి రైతాంగాన్ని విముక్తి చేయడానికి నిరాకరిస్తున్నవి

ఈ భాతావరణంలో ప్రభుత్వం అనుసరిస్తున్న ఆహార విధానము గూడా విపత్కరమవుతున్నది ధాన్యసేకరణ విధానము దాని అతరణతై రైతు సామాన్యము యొక్క సహకారము తోడ్పాటు అభించడంలేదు పెద్దభూస్వాములు, వడ్డీ వ్యాపారస్తులు, బినామీపోలీసు ధరలు పెరిగిన తర్వాత అమ్ముకొని అంతులేని లాభాలు గడిస్తున్నారు ఇదేవర్గాల ప్రాబల్యములోవున్న మన రాష్ట్ర ప్రభుత్వము, భూస్వాములు పెద్దవ్యాపారస్తులపక్షమున్న మిగులుధాన్యాన్ని వెలికితీసి, నిర్బంధంగా సేకరించడానికి సాహసించడంలేదు అందుకే గత సంవత్సరం 7 లక్షల టన్నులు మాత్రమే సేకరించింది. ఈ సంవత్సరం 10 లక్షల టన్నుల సామాన్య లక్ష్యంతో నున్నది

మన రాష్ట్రంలోని పట్టణాలు, పెద్ద ప్రాంతాలైన కొరతప్రాంతాలప్రజలకవసరమయిన కనీస ఆహార ధాన్యాల సరఫరా కొరకు పై మొత్తం ఏ మాత్రం సరిపడదు ఈ పేద ప్రజలకు ప్రతి కుటుంబానికి కనీసం నెల ఒక్కింటికి 35 కిలోల బియ్యం సరఫరా చేయాలంటే 20 లక్షల టన్నుల ధాన్య సేకరణ కూడ సరిపోదు ఇటువంటి గుడుతర పాద్యతను రాష్ట్ర ప్రభుత్వం చురుకవగా, సాధిపేతగా తీసికోవడం గర్హనీయం.

మన రాష్ట్రములో పంపకానికై నిర్వహింపబడుతున్న సహకార, ప్రభుత్వ, ప్రైవేటు దుకాణాలు ప్రజల అవసరాల దృష్ట్యా బహుస్వల్పము వెంటనే ఈ దుకాణాలను పెంచి పట్టణాలలో ప్రతి వీధికి, గ్రామాలలో ప్రతి పంచాయతీకి ఒక దుకాణము కేరవలసియున్నది. ప్రస్తుతం ఉ దుకాణాలలో కొనసాగుతున్న కర్రీ వ్యాపారము, తక్కువ తూకము, పరుగులు దాచిపెట్టడం, కిరణాలు గల్లంతులు, దొంగ కాపుడు, దుకాణాలు కేరవి ఉంచే కాలనిర్ణయం లేకపోవడం, అంతగొండి, అసమర్థమైన ఉద్యోగ బృందంలాంటి అరిష్టాలకు కొనుగోలుదారులగు సామాన్యప్రజలు అనేక బాధలకు గురిచేయబడుతున్నారు

ధరల స్థిరీకరణ, అహార ధాన్యాల సేకరణ, పక్రమమైన పంపక విధానాలు అమలులోకి రావాలంటే రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల రాజకీయ ఆర్థిక విధానాలలో మౌలికమైన మార్పులు రావాలి. అసమానతలు పెంచుతూ, అదాయాలను సంపన్న వర్గాలకు ప్రధానంగా సమకూర్చే కరువు గిట్టని కాలదోషంపట్టిన వ్యవస్థలుపూర్తిగా తొలగింపబడాలి

* జీవితావసర సరుకులు, ఆహార ధాన్యాల తోకు వ్యాపారాన్ని వెంటనే జాతీయం చేయాలి.
* చక్కెర, వనస్పతి, నూనె తదితర నిత్యావసర పక్రమాలను జాతీయం చేయాలి.
* ఎగుమతి దిగుమతి వ్యాపారం, జాతీయం చేయాలి. చట్టా వ్యాపారాన్ని నిషేధించాలి.
* నిలువపోతదారులకు బ్యాంకు రుణాలివ్వకూడదు
* కనీ ఎకరాల రైతులను నిర్బంధ లెవీ నుండి మినహాయించి, అపై వారినుండి క్రమానుగత ధాన్యసేకరణ జరగాలి పెద్ద భూస్వాములనుండి వారి మిగులు ధాన్యాన్ని మొత్తం సేకరణ చేయాలి.
* ప్రభుత్వ ధాన్య దుకాణాలు కరువిగా తెరవబడాలి పట్టణాలలో, గ్రామాలలో పేదప్రజలందరి అవసరాలు తీర్చేవిధంగా వాటిని పెంచాలి
* ప్రతి కుటుంబానికికార్డుపద్ధతిపై కనీసం 35 కిలోల బియ్యం ప్రతినెలా అందజేయాలి. ఇతర జీవితావసర, కొరత సరుకులు, కిరసనాయిలు, పప్పులు తదితరములు ఈ దుకాణాల ద్వారా సరఫరా చేయాలి.
* రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలను స్థిరీకరిస్తూ, కాలానికి, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో ఆహార కమిటీలను ఏర్పాటుచేసి పంపక కేంద్రాలలో ప్రభుత్వ సమిధితో పేద ప్రజలకు చౌక ధరలకు ధాన్యం, ఇతర వ్యవసాయ ఉపయోగకర వస్తువులను సరఫరా చేయాలి.

పై కనీస కోరికల సాధన సాధ్యపడాలంటే పట్టణ గ్రామీణ శ్రమజీవులందరి సమైక్య ఉద్యమ బలం ద్వారానే జరుగుతుంది కార్మిక కర్షక సంఘాలు, ప్రజాతంత్ర వాదులందరూ, ఈ తక్షణ కనీస ప్రజా సమస్యల పరిష్కారానికై సమైక్యంగా పోరాడితేనే సాధ్యమవుతుంది పార్టీ సభ్యులు, వామపక్షాలవారు అన్ని రంగాలలో తమ పోరాట కార్యక్రమాలను నిర్వహిస్తూ ధరల స్థిరీకరణ, ఆహార సమస్యల పరిష్కారానికి విశాల ప్రజా ఆందోళన నిర్మించాలని ఈ మహాసభ ఆదేశిస్తూంది

హిందూ మహాసముద్రంపై

హిందూ మహాసముద్రంలో అమెరికా సామ్రాజ్యవాదుల సైన్యపు నౌకాదళం ప్రవేశాన్ని ఖండిస్తూ మరో తీర్మానాన్ని ఆమోదించాం

ఎపిలో శాంతి సంఘీభావ సంఘ నాయకులు శ్రీ పొన్నం విరాభద్రయ్య తీర్మానాన్ని ప్రతిపాదించాడు

అందులో యిలా ఉంది :

హిందూ మహా సముద్రంలో అ సామ్రాజ్యవాదుల నౌకా సైన్యపు నౌకా దళ ప్రవేశాన్ని, అక్కడ జరుపుతున్న నావిద్యాసాలను దిగోగార్షియాలో అమెరికా సైనిక స్థావరం ఏర్పాటుపట్ల భారత కమ్యూనిస్టుపార్టీ, ఆంధ్రప్రదేశ్ సమితి 13వ మహాసభ తీవ్రంగా ఖండిస్తోంది

వియత్నాం, బంగ్లాదేశ్‌లలో మట్టికరచిన అమెరికా-తిరిగి ప్రారంభించినదాడి, దక్షిణాఫ్రికా నుండి ఆస్ట్రేలియా వరకు వ్యాపించివున్న విస్తృతప్రాంతి స్వాతంత్ర్యానికి సార్వభౌమాధికారానికి ప్రమాదకరంగాతయారైంది హిందూమహాసముద్రంలో కేవలం 1600 కిలో మీటర్ల దూరంలోవున్న డిగోగార్షియాలో అమెరికా అణు స్థావరాన్ని నిర్మించడంలో, అమెరికా అనుసక్తి వ్యక్తం అవుతోంది ప్రపంచంలో 48 దేశాలలో యిప్పటికే వ్యాపించి వున్న 3,384 అమెరికా సైనిక స్థావరాలు కాకుండా, డిగోగార్షియాలో యిప్పుడు నిర్మించదలపెట్టిన స్థావరం అదనం. పైన తెలిపిన అమెరికా సైనిక స్థావరాలలో 384 స్థావరాలు పెద్ద స్థావరాలు.

డిగోగార్షియాలో సైనిక స్థావరం స్థాపనకు యిప్పటికే కోట్ల డాలర్లుఖర్చుపెట్టారు. మరో 10 కోట్ల డాలర్లు యింకా ఖర్చు పెడతారు

ఈ ప్రాంత దేశాల ప్రభుత్వాలు తెలియజరచిన నిరసనలను, అలీనదేశాల మహాసభ వ్యక్తంచేసిన తీవ్ర అభిప్రాయాలను, హిందూమహాసముద్ర ప్రాంతాన్ని శాంతి మండలంగా పరిగణించవలసిందిగా జనాభా చేసిన తీర్మానాన్ని అమెరికా సామ్రాజ్యవాదులు ఉల్లంఘించి, తమ దుష్టవాంఛలను నెరవేర్చుకోడానికి ముందుకు పోతున్నారు.

హిందూ మహా సముద్రంలో సుస్థిర శాంతి స్థానాలను హామీగా ఆ ప్రాంతంలోని అన్ని విదేశీ స్థావరాలను వెంటనే ఉపసంహరించుకోవలసిందిగా మహాసభ డిమాండు చేస్తోంది

మన దేశానికి వ్యతిరేకంగా అమెరికా సామ్రాజ్యవాదులు కొనసాగిస్తున్న కుట్రలను బహిర్గతం చేసేందుకై బ్రహ్మోదమైన ఉద్యమాన్ని నిర్మించవలసిందిగా అన్ని రాజకీయ పార్టీలకు, అన్ని ప్రగతిశీల శక్తులకు మహాసభ విజ్ఞప్తి చేస్తోంది.

ముప్పిసాలిటీ చట్టంపై

ముప్పిసాలిటీ చట్టాన్ని సవరించాలని ఎపిలో కమ్యూనిస్టునమితి కార్యవర్గ సభ్యులు శ్రీ పైలా. వి. కృష్ణారావు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మహాసభ ఏకగ్రీవంగాఆమోదించింది

సరసింహంకమిటిసిఫార్సులు ఇతర ప్రజాస్వామిక సూత్రాల ప్రాతిపదికపై చట్టాన్ని సవరించి త్వరలోనే ఎన్నికలు జరపాలని తీర్మానం కోరింది.

చిలీ ప్రజానీకానికి సంఘీభావం

చిలీలో కొనసాగిందలడుతున్న ఫాసిస్టు నిర్బంధకాండను మరో తీర్మానంలో మహాసభ ఖండించింది

రాష్ట్ర శాంతి, సంఘీభావ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ గూడవల్లి నాగేశ్వరరావు తీర్మానాన్ని ప్రతిపాదించాడు.

తీర్మానంలో ఇలావుంది:

అమెరికా సామ్రాజ్యవాదుల మద్దతు నేపథ్యలో చిలీలో పాసిస్టు సైనిక ముఠా, ప్రజలచే ఎన్నుకోబడిన అధ్యక్షుడు అల్వాదార్ అలెండేని హత్య చేసి, క్రీహంతో కూడిన పాసిస్టు పరిపాలనను నెలకొల్పింది

ఎటువంటి ఓటరణకాని లేకుండానే 30 వేల మందికి పైగా చిలీ పౌరులను హత్య చేసింది వేలాది మందిని నిర్బంధ శిబిరాల్లోపెట్టి మధ్యయుగాలనాటి విచారణ, నాజీ గెస్టపో పద్ధతులలో అన్నిరకాల చిత్రహింసలకు గురి చేస్తున్నారు

చిలీలో కొనసాగిందలడుతున్న ఫాసిస్టు నిర్బంధకాండను ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి 13 వ మహాసభ తీవ్రంగా ఖండిస్తూ పోరాటం జరుపుచున్న చిలీ ప్రజానీకానికి సంఘీభావం వ్యక్తం చేస్తూంది చిలీ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కార్వాలాన్‌ను, సోషలిస్టుపార్టీ కార్యదర్శిని, యితర చిలీ ప్రజా నాయకులను విడుదల చెయ్యవలసిందిగా డిమాండు చేస్తూంది

పంచాయతీరాజ్ చట్టం సవరణకు డిమాండ్

పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించాలని కోరుతూ ఎపి కమ్యూనిస్టునమితి కార్యవర్గ సభ్యులు శ్రీ వేములపల్లి శ్రీ కృష్ణ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది తీర్మానాన్ని శ్రీ వంకా సత్యనారాయణ బలపరిచారు

పంచాయతీరాజ్ చట్టాన్ని సవరిస్తూ కొత్త బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు ప్రకటనలు వస్తున్నాయి ఈ సమస్యలపై ప్రాంతీయ సదస్సులు జరుపుతున్నారు ఈ చట్టాన్ని చేసేటప్పుడు పంచాయతీరాజ్ సంస్థల నిర్వహణలోని గత అనుభవాన్ని దృష్టిలో వుంచుకుని లోపాలను సవరిస్తూ సమగ్ర చట్టాన్ని తీసుకురావటం అవసరం

పంచాయతీరాజ్ సంస్థలు ప్రస్తుతం ఎలాచేస్తున్నవి తీరుపట్ల అసంతృప్తి ప్ర

1971, 1972 ఎన్నికల్లో అత్యధిక సంఖ్యలో ప్రజలిచ్చినతీర్పుకు వ్యతిరేకంగా

1972 లోనే జయప్రకాశ్ పన్నిన కుట్ర

1972 జూలైలో బెంగుళూరులో జరిగిన ఒక సర్వోదయ సమావేశంలో తీవ్ర ప్రకటనగా రూపుదాల్చింది. కాంగ్రెసీదిగకపోయినా అది మరింత సమగ్ర రూపాన్ని, ఘటక వ్యవస్థనూ సంతరించుకొంది.

గాంధీ సీస హిందేషన్ కార్యదర్శి కాకుండా, జే. పీ. వారపత్రిక 'ఎవ్రిమేన్స్' సంపాదకుడు కూడా అయిన రాధాకృష్ణ, బెంగుళూరు సమావేశ వివరాలను ఒక పబ్లిక్లుగా తయారుచేసి, పంపిన దేనుకొన్న కొద్దిమందికి దాన్ని పంపాడు. ఆ పబ్లిక్లుగా బాగాలు ఏమ బార్లాలు:

"కొద్దిమంది సర్వోదయ కార్యకర్తలతో కూడిన ఒక చిన్నాలోచనం, జూలై 6 నుండి 12 వరకు బెంగుళూరు సమీపంలో ఒకచోట సమావేశమై, గత 21 సంవత్సరాల్లో సర్వోదయోద్యమాన్ని సింహావలోకనం చెయ్యడంతోపాటు, దేశంలోని రాజకీయార్థిక పరిస్థితిని, ధోరణులను సవిమర్శకంగా పరిశీలించింది"

జే. పీ. నాయకత్వాన సర్వోదయ నాయకులు, తమ సమీక్షలో ఏమి కనుగొన్నారో వివేదిక ఇలా పేర్కొంది:

"ప్రజాస్వామ్య విలువల వేగంగా పడిపోతూండటంవల్లా అంతకంతకు అధికంగా రాజకీయార్థిక అధికారం కేంద్రీకరింపబడే ధోరణివల్లా సమావేశంలో అందోళన వ్యక్తమైంది" "ఈ ధోరణిని సర్వోదయోద్యమం తీవ్రమైనదిగా పరిగణించి ఎట్టెదుకోవాల్సి వుంది."

"రాజకీయార్థికాధికార కేంద్రీకరణ" అంటే వాళ్ళ అభిప్రాయం సరిగా ఏమిటో, సాక్షాత్తూ జే. పీ. ఆయన అనుయాయులూ బెంగుళూరు సమావేశానికి ముందే బయట పెట్టారు. కాంగ్రెస్‌లో చీలిక, ప్రజల్లో అతివాదం దిశగా మొగ్గుదం, 1971లోనూ 1972 లోనూ కూడా ప్రభుత్వ విధానాల్లో అతివాదం దిశగా మొగ్గు రావాలంటూ అత్యధిక సంఖ్యలో ప్రజలిచ్చిన తీర్పులు (బ్యాంకుల జాతీయకరణ, రాజ్యాంగ చట్టానికి 25 వ సవరణ మొదలైనవి) — యివీ, వాళ్ళకి గొంతుపట్టిన వ్యవహారాలు.

25 వ సవరణకు వ్యతిరేకత

'సర్వోదయ లైన్ న్యూస్' 1972 ఏప్రిల్లో "తమ నిరసనకు దారితీసిన ధోరణులను అరికట్టండి" అన్న శీర్షికతో జే. పీ. రాసిన వ్యాసంలో ఇలా పేర్కొన్నారు:

"ప్రభుత్వ విధానాలకు సంబంధించిన ఆదేశక సూత్రాలకు చెయ్యబడుతున్న 25 వ రాజ్యాంగ సవరణకు లోబడి పౌరుల ప్రాథమిక హక్కుల్ని అంటాయని న్యాయశాఖ మంత్రి మరిపిపోతున్నట్లు కనిపిస్తుంది. అది గర్హించదగిన విషయమేమీకాదు. తప్పిన్నంగా, అది సిగ్గుపడాల్సిన విషయం...."

జే. పీ. పన్నిహత సహచరుడైన సిద్ధరాజ్ ధడ్ధా, రాజకీయాధికార కేంద్రీకరణ అంటే, 1971, 1972 ఎన్నికల్లో ఇందిరాగాంధీ నాయకత్వానగల కాంగ్రెస్ కు అనుకూలంగా ప్రజల అధిక సంఖ్యలో ఇచ్చిన తీర్పు అనే తమ వాదమైనట్లు స్పష్టంచేశాడు సర్వ సేవా సంఘం వారి పత్రిక అయిన 'సీవుల్సు యాక్షన్' (మార్చి 1972 సంచికలో) ఆయన ఇలా రాశాడు.

"(కాంగ్రెస్) పార్టీలో సర్వాధికారాలూ పరమ జిత్తులమారి చేతుల్లో వున్నాయి ... ఒకటి తర్వాత మరొకటిగా అమలుకుండా జరిగిపోయిన సంఘటనల మూలంగాను, అవిశ్రాంత ప్రత్యర్థుల పొరబాట్ల వలనగాను (అవిశ్రాంత అణచివేత రాజకీయ నైపుణ్యం మూలంగా యేంత మాత్రం కాదు), ప్రస్తుత ప్రధానమంత్రి అధికార పార్టీలో దాదాపుగా నియంతగా తయారైంది"

దేశం విషయం ప్రస్తావించినప్పుడాయన "దాదాపు" అన్న మాటను కూడా గారికి తగిలేసి ఆమె గారు నియంతృత్వాన్ని స్థాపించిందని ఆరోపణను పూనుకున్నాడు.

"ప్రధాన మంత్రి, ఆమె గారి పార్టీలో నియంత స్థానాన్ని సంపాదించడమే కాకుండా, ఉద్దేశ పూర్వకంగానో, అనుద్దేశ పూర్వకంగానో, దేశరాజకీయ జీవితమంతట్లోనూ ఈ పరిస్థితిని తెచ్చిపెట్టాలని ప్రయత్నిస్తోంది"

జే. పీ. గొంతుపట్టిన కాంగ్రెస్ చీలిక

సిద్ధా కడనం మేరకు జే.పి.కి, ఆయన అనుచరులకూ - తమ పట్ల కలిగిస్తున్న "మరో తీవ్ర ఎదిరింపు" — మితవాదులు రాజకీయాధికారాన్ని చేజిక్కించుకోనే అవకాశాన్ని భగ్నంచేసిన పొత్తు "పాలకపార్టీ అయిన కాంగ్రెసుకూ, కమ్యూనిస్టుపార్టీకీ మధ్య బహిరంగ పొత్తు"

1972 ఆగస్టు నాటికి, ఇక రంగంలో తమ స్థానంగా ఉరికితేనేగాని లాభం లేదన్న నిర్ణయానికి జే. పీ. వచ్చాడు ఆ నెల 'రాడికల్ హ్యూమనిస్టు' పత్రికలో ఆయన ఇలా రాశాడు

"దానిలో (కాంగ్రెస్‌లో) ప్రజాస్వామ్యం కించిన్మాత్రం కూడా మిగల్లేదు. ఆయా రాష్ట్రాల కాంగ్రెస్ నాయకులూ, ముఖ్యమంత్రుల్లో ఎక్కువ భాగం ఎంచుకోబడిన వారే గాని, స్వతంత్రంగా నాయకులు కారు. ప్రస్తుత స్థితిగతులు ఇందిరాగాంధీ తరహా నాయకత్వానికి అనుకూలంగా ఉంటుందేమో గాని, ప్రజాస్వామ్య సంస్థగా కాంగ్రెస్ పార్టీకీ, భారతీయ ప్రజాస్వామ్యానికీ గొడ్డలిపెట్టు"

ఆయన ఇంకా ఇలా అన్నాడు

"'కేంద్రీకృత ప్రజాస్వామ్యం' అని ఒక పదముంది. నాయకుని నియంత్రుత్వానికి శ్రీ పాలి వి. వరకాల్

రక్షణ్లు వాడే మెతమెత్తని ముద్ద పేరిది సరిగా ఆ దిశగా ఇందిమ్మగారి కాంగ్రెస్, జుడిషియరీల్లోనే ఇలా ఏ ఇబ్బందులు తున్నట్లు కనిపిస్తోంది. ఈ ధోరణిని అరికట్టక పోయినట్లయితే భారతీయ ప్రజాస్వామ్యాన్ని కచ్చితంగా నియంతృత్వ మూసలో తయారు జేసే ప్రమాదముంది

జే. పీ. సోవియట్ వ్యతిరేకత

"ఇప్పటికే తన చేతిలోవున్న రాజకీయాధికారంతోపాటు అంత కంటను అధికంగా ఆర్థిక పెత్తనంకూడా 'నిబద్ధ మనదలచే నిరంకుశ ఉన్నత వర్గానికి చెందిన సంపన్న వర్గం చేతుల్లో కేంద్రీకరింపబడే ప్రమాదముంది. ఆ సంపన్న వర్గంలో బహుశా గానీ, 'పొలిట్ బ్యూరో'గా పరిగణింపబడగినది, ప్రధానమంత్రి కార్యదర్శివర్గం" పైమాటల్లో గర్భితమైయున్న బోనాపార్టిస్టు వ్యతిరేకత స్పష్టం. మాదాకరకా 'కేంద్రీకృత ప్రజాస్వామ్యం" అయితేనే జే. పీ కి ప్రతిపాత్రమన్నమాట.

"ప్రస్తుత స్థితి గతుల్లో" వున్న దోషమేమిటో, సెప్టెంబరు 17 న దిల్లీలో జరిగే ఒక ఇష్టాగోష్ఠి సమావేశానికి "ఏక మనస్కులు' ఆహ్వానంపంపుతూ జే. పీ. పరిపూర్ణ స్పష్టంగా పేర్కొన్నారు కాంగ్రెస్‌లో వచ్చిన చీలికా, కాంగ్రెస్‌నుండి వచ్చిన మితవాదుల నిర్గమనం — ఇవీ, ఆయనకు కంటకప్రాయంగా ఉన్న విషయాలు.

సెప్టెంబరు 1 వ తేదీన పంపిన తన ఆ లేఖలో జే. పీ. ఇలా పేర్కొన్నాడు:

"ఇటీవలి సంవత్సరాల్లో దేశంలో వ్యవహారం జరిగింది. అది, నాలోనూ, సర్వోదయోద్యమానికి చెందిన నా మిత్రులనూ కొందరిలోనూ భవిష్యత్తువల్ల ఎన్నో అనుమానాలను రేకెత్తించింది మన శాసన సభల్లో ఎన్నడూ జరగైన ప్రతిపక్ష పార్టీ అంటూ లేకపోవడమే మన రాజకీయ వ్యవస్థకు పెద్ద నీడగా ఉంటూ వచ్చింది

"తరంలో అయితే పాలక పార్టీలో అన్ని స్థాయిల్లోనూ శక్తుల సమతూకం ఉంటూ ఉండేది కనుక, దాని చెడుపరిణామాలు కొంత వరకు నివారింపబడుతుండేవి. ఆ పద్ధతి మూలంగా, ఎక్కడి కక్కడ కొన్ని అడ్డూ అదుపూ అంటూ ఉండి, ఏ ఒక్క వ్యక్తి చేతుల్లోనూ నియంత్రుత్వాధికార కేంద్రీకరణ జరగకుండా నివారింపబడుతూ ఉండేది

"కాంగ్రెస్‌లో యిటీవల వచ్చిన చీలిక మూలంగా, పార్టీలో అంతర్గతంగా అదు అదుపులు, సమతూకాల పద్ధతికాస్తా తొలగింపబడింది.

అదే సమయంలో, ఆ పార్టీ, శాసనసభల్లోనే కాకుండా, రాష్ట్రాల్లో కూడా ప్రముఖ స్థానాన్ని సంపాదించుకుంది.

అంటే, కాంగ్రెస్‌లో వచ్చిన చీలిక జయప్రకాశ్ నారాయణగారికి కంటగింపుగా ఉండన్నమాట చీలిక తదుపరి ప్రభుత్వం తీసుకొన్న ప్రగతికర ఉద్యమాలేమి, కొత్త కాంగ్రెసుకు అనుకూలంగా ప్రజలు అత్యధిక సంఖ్యలో యిచ్చిన తీర్పేమి ఇందిరాగాంధి 'నాయకత్వరోపణ' ఏమిటి ప్రభుత్వ రంగంగానికి అధికారులు అంకితమై పనిచేయుటమేమి, ప్రభుత్వ నిబద్ధ విధానాలేమి అయినవగారికి నచ్చడంలేనన్న మాట.

బెంగుళూరు సమావేశ కార్యక్రమం

అందుకని, ఆయన చేసినదేమిటి? బెంగుళూరు సమావేశంలో రూపొందించిన కార్యాచరణ విధానంలో మూడు అంశాలున్నాయి. 1. సర్వోదయ, అంటే జే. పీ. రాజకీయాల్లో ప్రవేశించాలి. 2. "పాక్షికత్వ వ్యతిరేకత, ఒంటెత్తు వ్యతిరేకతల్లో పేర, "దుష్ట ధోరణుల నివారణ"కు గాను, మితవాద పార్టీలను కూడ గట్టుకు రావాలి. 3. ఇంగ్లీషులో సర్వోదయ వారపత్రికనొకదాన్ని ప్రారంభించాలి.

ఆ కార్యక్రమమే యీనాడు బీహారులో పెనుతూంగా తిరుగబోని విప్లవకాండగా చేస్తోంది మిగిలిన దోష్లకు కూడా అది వ్యాపించే చిన్నెలు కనిపిస్తున్నాయి' బెంగుళూరు కార్యక్రమంలో యీ కృత ఉద్యమం బీజరూపంలో ఉంది

రాధాకృష్ణ వంచిన 14 పేజీల సైక్లోస్టైలు వివేదిక సర్వోదయోద్యమం "లోక శక్తి లోకనీతి, ఎరిబృద్ధికి పూనుకోవాలని పేర్కొంది ఈ అభినవ వామనుడి మూడవ కోర్కె 'లోక నాయకత్వం!'

ఎన్నుకోబడిన శాసనసభ రద్దు చేసి దాన్ని గుజరాత్ ఉద్యమానుభవం తర్వాతనే జే. పీ. చేబట్టి యుంటవచ్చునేమోగాని జే. పీ. అనుచరులను శాసనసభల్లో దూర్చేందుకు గాను మామూలు ఎన్నికల క్రమానికి అంతరాయం కలుగు చెయ్యాలన్న సూచన బెంగుళూరు కార్యక్రమం లోనే ఉంది.

ఎన్నికలలో జోక్యం

ఆ వివేదిక ఇలా పేర్కొంది:

"ప్రయోగార్థ్య ప్రదర్శనార్థం పక్కన పక్కనున్న, లేక ఎంచుకోబడిన నియోజక వర్గాల్లో లోకనీతిసూత్రాలకు అనుగుణంగా, శాసన సభలకు తమ పక్షాలను పంపెట్టే ఎన్నికలకే పద్ధతుల్లో, ప్రజలకూ, గ్రామ సభలకూ శిక్షణ గరపితే మందిని బెంగుళూరు సమావేశంలో ఆమోదించబడింది

ఒక్క శిక్షణేగని పొరబడకోరుండి తన తుణ శాంతి సేన, గ్రామ శాంతి సేన అను పోరింగు బూతులు మొదలైన వాటిని ఆక్రమించుకొనేందుకు నియోగించే పద్ధతాలు కూడా జే. పీ. కి ఉన్నాయి

ఈ రెండు సేనలూ బలంగా ఉన్నచోట్ల "ఎన్నికల తేదీలకు బాగా ముందే, పాధ్యమైనన్ని ఎక్కువ పోలింగు బూతులను ఎంచుకొని, ఆ ప్రాంతాల్లో స్వేచ్ఛాయుతమ, న్యాయమైన పద్ధతిలో ఎన్నికలు జరిగేలా, శాంతియుతంగా జోక్యం చేసుకోవాలి".

ఈ రౌడీ గ్యాంగులు ఏరకమైన శాంతియుత జోక్యానికి ఒడిగడతాయో, బీహారులో మనమీనాడు చూస్తూనే ఉన్నాం జే. పీ. చెప్పేదాన్నిబట్టి 'వ్యేవ్యాయతి న్యాయబద్ధ" ఎన్నికలు ఎటువంటి అభ్యర్థులను అభిమానిందాలో బీహారులో యీ నాడు మనం చూస్తున్నదాన్నిబట్టే కాకుండా, పైన ఉపహరింపబడిన ఆయన రాతలను బట్టి కూడా మనం గ్రహించవచ్చు

ఆ కార్యక్రమం అమలు 1973 సెప్టెంబరులోనే ప్రారంభమైంది. "ఏకదృష్టిగల వ్యక్తులు' సమావేశాన్ని జే. పీ 17 న ఏర్పాటుచేశాడు (తుదివయంపైన పేర్కొనబడింది) ప్రజాస్వామ్య ప్రగతి సాధక సంఘం"దనే పేరుతోనే మరో పేరుతోనో సదస్యులు "ఒక సంఘంగా ఏర్పడటమే" సమావేశ ఉద్దేశమని జే. పీ. తన లేఖలో పేర్కొన్నాడు

వివిధ రాజకీయ పార్టీలు, తమ తమ వెనుకగల ప్రత్యేక ప్రజావిభాగాల కోర్కెలను మాత్రమే ముందుకు తెస్తున్నాయి" కాగా, ఈ ఉద్యమం అలా కాకుండా, సర్వతో ముఖమైన దంటాడు జే. పీ. పైకి చెప్పక పోయినా, ఇందిరాగాంధీని పదవీచ్యుతురాల్ని చేసి, న్యూఢిల్లీలో మితవాద ప్రభుత్వాన్ని స్థాపించడమే జే. పీ. ఉద్యమాశయం.

జే. పీ. ఏర్పాటు చేసిన సమావేశం జరిగింది అయితే అది, ఉద్యమాన్ని ప్రారంభించక ముందే అంధ్రలో నేర్పాటువాదులు ప్రతిపాదించిన విప్లవ ప్రణాళికలు సేకరించటం తర్వాత జరిగిన గుజరాత్ ఉద్యమం, ఎన్నుకోబడిన శాసనసభలను బలవంతంగా రద్దు చేయించడానికి విద్యార్థులను ఎలా వాడుకోవాలో ఒకవడిని పెట్టింది ఈ రెండింటి అనుభవాన్ని జీర్ణించుకొని, జే. పీ 1974 ప్రారంభంలో తన బీహారు రాజకీయ ప్రయోగించాడు.

సరే, ఇంగ్లీషు వార పత్రికను ప్రారంభించాలన్న రెండవ నిర్ణయం ఉంటికదా, అదీ అమలు జరిగింది రామనాథగోయంకా హెచ్చుతోనూనిల్చిందిలోనూ ఎవ్రిమేన్స్ అనే ఇంగ్లీషు వారపత్రిక 1971 లో ప్రారంభింపబడింది ఆ పత్రిక సంపాదక వర్గాధ్యక్షుడు సాక్షాత్తు జే. పీ యే నిర్వాహక సంపాదకుడు రాధాకృష్ణ

ఇప్పుడైతే జే. పీ. బహిరంగంగానే చెప్తున్నాడు, అసలత్యం ఇందిరాగాంధీ న్యూఢిల్లీ అని: బీహారు ఒక మజిలీ మాత్రమేనని అధికార స్థానాల్లో తమ వెంకొల్పాలని కోరుకొంటున్నది, మితవాద కూటమి నన్న, అంగాన్ని కైతం, జే. పీ. దాచిపెట్టడం లేదు

(ఈ వ్యాసంలో ఉటంకింపులన్నీ పాలీ వరకాల్ వి).

(న్యూఎజ్ 24-11-74)

గుణపాఠం

టి.శంకరనారాయణరావు

మతవాదం మత్తులోన
మస్కా కొడుతున్నావా?
మితవాదం కందంలో
కూరుకుపోతున్నావా?
కంటి ఎదుట వెలుగుచున్న
క్రమజీవుల వెలుగుచూచి
కళ్లుమూసికొన్నావా?
పిటీమన్ను తిన్నావా?
కులాతీత మతాతీత
కాలాతీతమైనది
మానవతా వాదానికి
మచ్చను కల్పిస్తావా?
భూతల స్వర్గాన్ని చూచి
ఏవగించుకొంటావా?
ప్రక్క ఇంటి మల్లెపూల
వాసన కంపౌతుందా?
నీదని కుళ్లంతటినీ
దాచిపెట్టుకుంటావా?
తనది కాదు గాలంటూ
ముక్కు మూసుకుంటావా?
కమినిస్టుల దేశభక్తి
నే శంకిస్తున్నావా?
పరతంత్రం పారిపోవ
ఉరితీయబడినవాడుగ
ప్రగతి జగత్ భగత్‌సింగ్
దేశభక్తుడా? కాదా?
రాజ్యాంగం ధ్వంసించే
రౌడీలని అన్నావే?
చీహార్‌లో మీరు నడుపు
పాసిజాన్ని కప్పి పుచ్చి
జాత్యహంకారంతో
పైత్యం ముంచుకు వచ్చిన
నాజీజం ఏమయ్యెను?
ఫాసిజం ఏమయ్యెను?
మంగళగిరి నాటు బాంబు
భారతీయ సంస్కృతియా?
అమెరికా భజనలతో
సి. ఐ. ఎ. ఏజెంట్లై
దేశభక్తి పోజులొస్
నిలబడతారా మీరూ?
ఎక్కడ మీ జాతీయత
ఎక్కడ మీ జాతీయత
బిర్లా బొజ్జలపైనా!
కార్మికునికి చిలిపైనా!
సూర్యునిపై ఉమ్మివేసి
సొల్లు కూత కూస్తావా?
ఉదయించే సూర్యునికొక
పుర్ర చెయ్యి అడ్డమా!
శ్రమ రాజ్యం వస్తున్నది
ఖబడ్దార్ ఖబడ్దార్
శ్రమ సింహాలొస్తున్నాయ్
ఖబడ్దార్ ఖబడ్దార్
శ్రమ సంద్రం పొంగుతోంది
ఖబడ్దార్ ! ఖబడ్దార్ !!

గమనిక

ఆదివారం ఎ.ఆంధ్ర (24-11-74) గంధ సమీక్ష శీర్షికలోని 'వనుచరిత్ర - సంగీత సాహిత్యములు' సమీక్షలో 7 వ పేరా ఇలా తదుపరోవాలి

"వను చరిత్రలోని సాహిత్య ప్రౌఢియే కాక సంగీత వాసనయు తెల్పుచూ - సాహిత్యములో సంగీతము ఎలా ఐక్యమవుతున్నో చెప్పేందుకు ఉదాహరణగా మను చరిత్రలోని "మగువ పొలువు తెలువు కొక్కరుడుత మొలమెన్" అనే పాదాన్ని... మార్చవచ్చునంటాడు"

చి॥ వి. శాంతిశ్రీదేవి (14 సం॥) వేసిన "సోదెమ్మ!"కి చి॥ఎస్ కృష్ణవేణి 12సం॥ వేసిన "విత్తజీవికానికి క్యాకు, చి॥ యం ఇందిర (13 సం॥) వేసిన "పురి వేషాలు"కి చి॥ కె సత్యనారాయణ (16 సం॥) వేసిన 'నెహ్రూ దాదా జిందాబాద్!" చి॥ టి తనకాదార్య (15 సం॥) వేసిన "రైతు కుటుంబం"కు, చి॥ ఏ పుష్పేశ్వరి (12 సం॥, వేసిన 'దరలు తగ్గాలి!" చి॥ వి జయకుమార్ (7 సం॥) వేసిన వేసిన "దీపావళి"కి, చి॥ జి. శ్రీనివాస్

బాలికల విభాగం



స్పాట్ డ్రాయింగు పోటీలో పాల్గొన్న బాలికలు

(10 సం) వేసిన "చేనుకు నీళ్ళు"చి॥ యస్ వెంకటేశ్వరరావు (8 సం) వేసిన "దృశ్యాల పోటీ" చి॥ జి వెంకటేశ్వరమ్మ (10 సం) వేసిన "ప్రయాణం' అనులపించినవి. ఇంకను ఈ పోటీలో పరికొన్ని ద్వితీయ తృతీయ బహుమతులు 'క్యామర్ అన్డు మెటీరియల్' ను బహూకరించారు.

ఈ చిత్రాలు అన్నిటినీ 14-11-74 వ తేదీన నెల్లూరు హైస్కూలులో ప్రదర్శించినారు విశేషన్ కార్యదర్శి శ్రీ నెల్లూరి పూర్ణానందకర్మ కృషితో అధ్యక్షులు శ్రీ మోటూరు కోటేశ్వరరావు ఆధ్వర్యములో అది విజయవంతంగా జరిగినది.

కథల్లో సామాజిక వ్యత్యాసం

వివిధ వ్యక్తులమధ్య సామాజిక జీవితాలకి సంబంధించిన అన్ని రంగాల్లోనూ సంబంధాల్లోనూ వ్యక్తమయ్యే వ్యత్యాసాలను సామాజిక వ్యత్యాసాలు అంటాడు. తదుపరి సంధ్యల్లో, తిండితిప్పల్లో, కొంపా గోడుల్లో, హోదాల్లో ఒక్కమాటలో చెప్పాలంటే జీవితం కాలాలకు అన్ని అమరభావాల్లో మనకొట్టొచ్చినట్లు కనబడే తేడాలనే సామాజిక వ్యత్యాసాలు అంటాడు అయితే ఈ సామాజిక వ్యత్యాసానికి (సోషల్ కాంట్రాస్ట్) మూలం ఆర్థికమేనన్న విషయం మనుచరాదు సామాజిక వ్యత్యాసాలనే సామాజిక అసమానతలు అని కూడా అంటాడు.

ఈనాడు మన సమాజంలో ఇలాంటి అసమానతలు కొల్లలు

అయితే సమాజం గురించిన పట్టాలు కొంతైనా లేకపోతే సామాజిక వ్యత్యాసాలను కథలల్లో ప్రతిబింబించడానికి ఇతర సాహితీ ప్రక్రియల్లోకంటె కాస్త ఎక్కువ అవకాశం వుంటుంది

తెలుగు కథకులు చాలామందే సామాజిక వ్యత్యాసాలను తమ కథల్లో ప్రదర్శించారు. అయితే ఏదో యాదృచ్ఛికంగా కాక చైతన్యవంతంగా నిర్దిష్ట ప్రయోజనాన్ని ఆశించి అవి చేసినవారి సంఖ్య మాత్రం చాలా తక్కువనే అని చెప్పక తప్పదు

చిన్న వివరణ సమర్థుని ఎక్కువ దుర్మార్గుని, స్వార్థపరుని పక్కన విస్వార్థజీవిని, ఉత్తముని పక్కన నీచుని చూపడం పాత్రల వ్యత్యాసం (క్యారక్టర్ కాంట్రాస్ట్) అనిపించుకుంటుంది ఇందులో నిర్గ ప్రస్తావనలేదు ఈ వ్యత్యాసానికి మూలకారణం అర్థికం కాకపోవచ్చు అర్థికంతో ముడివడ్డ వ్యత్యాసాన్నే, కనీసం అంతో ఇంతో వర్గదృక్పథంగల వ్యత్యాసాన్ని సామాజిక వ్యత్యాసం అంటారు రచయితలకానీ పాఠకులు కానీ యీ ముఖ్యమైన అంశాన్ని ఎప్పుడూ దృష్టిలో పెట్టుకోవాలి

కరవొస్తున్న న్యూసిప్రింట్ కడుపుదృష్ట్యా శేషలం మూడు కథలను తీసుకొని వాటిలో సామాజిక వ్యత్యాసాలని ఎలా అవిష్కరించారో పరిశీలిద్దాం

ఫౌల్ ! ఫౌల్ !!

పాతికేళ్ళైనా నిండకమునుపే కన్ను మూసిన అంపన పెద్దిరాజు "ఫౌల్—ఫౌల్" అనే కథను మొదట తీసుకుందాం

ఆ కథా సారాంశం యిది. ఆంధ్రయూనివర్సిటీ విద్యార్థిని టాన్యా మంచి టెన్నిస్ ప్లేయర్ అనే పదునారు మూడు రోజుల మద్రాసు జట్టుతో క్రికెట్ ఆడి తర్వాత సైనల్స్‌కోసం నిరీక్షిస్తుంటుంది ఈ మధ్యలో ఓరోజు రాత్రి ఓ పడవ జరుగుతుంది. ఓ రాత్రి ఆమె అలా బాల్కోనీగా టెన్నిస్ కోర్టుపేపు చెడుతుంది అక్కడ టెన్నిస్ కోర్టును ఉదును చేయడానికి మట్టిపోస్తున్న ముగ్గురు ఆడ మోడలను చూస్తుంది; మనుషుల నిద్ర పోతున్నవేళ మట్టిపోస్తున్న జీవితాలను చూస్తుంది పెద్దవాళ్ళు పొకర్యంగా కుర్చీలపై కూచుని టెన్నిస్ చూడ్డానికని వాళ్ళ కోర్టును ఉదును చేస్తున్నారు అందులో ఒకామె పేరు తిరపతి అనే అమ్మాయి శవం లాగుంటుంది కూడులేని గూడులేని తన తన్నా శవం నడుం అనిపించే తిరపతిని చూసి జీవితంలో అన్నీ అమరిన టాన్యా ఆలోచిస్తూ ఉంటుంది.

ఇంతలో మట్టి తట్టలు మోస్తున్న తిరపతి ఉన్నట్టుండి దభీమని క్రిందపడిపోతుంది "ఓలమ్మో నా కొంపే అగిత్తుకునా" అంటూ పక్కనున్న ఆడాళ్ళు అరుస్తారు టాన్యా ఆ ఆర్తనాదం వినగానే 'డ్రామా' ఎత్తడానికి సరిగ్గా తైరెంత వేగంగా పరుగెడుతుంది. తన 'టెన్నిస్ రాకెట్ అరిచేతులకూడా చేయని"తిరపతి అప్పటికే రక్తం కక్కుచపడి వుంటుంది 'తిరపతి తలనిండా రక్తం తలలో రక్తం, రక్తంలో తలం' అదీ టాన్యా చూసిన పోరదృశ్యం తిరపతి కాపేవు "గూంలా మూలిగి, గాలిలో ఏడ్చి చూస్తూండగానే' చూసే వాళ్ళ గుండెలు కరిగేలా ప్రాణాలు విడుస్తుంది.

ఆ దృశ్యం చూసిన టాన్యా విస్తబ్ధురాలై పోతుంది

ఒంటోక్తంలేక, తట్టలు మోసే శక్తిలేక ఉన్నవాళ్ళ పొకర్యంకోసం గుండెలు నోటికి వచ్చేలా పనిచేసే చేప ఆలసి కిందపడి మరణించిన ఆ దిక్కులేని దీనురాలు తిరపతి గురించి ఏ పేపరూ వార్త వేయలేదు ఏ ఆకాశవాణీ ఆమె గురించి సంతాపాలు పలకలేదు. ఆమె ఎలా బతికింది? అన్న వాడులేడు ఆమె ఎక్కడ ఎందుకు తచ్చింది అన్నవాడులేడు ఆ మహిళా కార్మికురాలు, ఆ ఉత్పత్తి శక్తి భవనవిర్మాత, రోడ్లనిర్మాత కుక్కనావు బచ్చింది

తిర్వాత మరుపటిరోజుకూడా ఈ బీభత్స దృశ్యం టాన్యాను వెన్నాడుతుంది పరిధంగా టెన్నిస్ ఆడుతున్న టాన్యా మదుట ఇంకి పచ్చి చిన్న గాయం అవుతుంది అంతే ఆసం ఆమెను పైకెత్తాలు చేతులపై పెళ్ళి కుర్చీలోకి తీసుకుపోయాడు కుర్చీబట్టా బిలబిలా ఆసం చేరాడు అయాం ఆల్‌రైట్ అన్నా వినిపించుకోలేదు ఆసం

కొట్లు కాక్షు, గొట్టాల పాంట్లు ఆమె గురించి (ఆమెకు తగిలిన అతిచిన్న గాయం గురించి) వివరిస్తూ అడ్డూ వకడాడు డాక్టర్లు దద్దన్నా పిరెంటేల పద్దకాడు

ఈ ఆసం (అంటే పరామర్శ) అంతా పోర్...పోర్ అనుకుంటుంది టాన్యా ఆ ఫౌల్ అన్న ఒక్కమాటలో సమాజంలోని పకల అసద్భావాలను, అసమానతలను, అక్రమాలను అన్యాయాలను మన కళ్ళముందుంచుతాడు రచయిత

రచయిత టాన్యా తిరపతిపాత్రద్వారా సామాజిక వ్యత్యాసాన్ని అద్భుతంగా చిత్రించాడు. తిండితిప్పల దగ్గర నుంచి, తదుపు సంధ్యల దగ్గర నుంచి హోదాల దగ్గర నుంచి అభిమాన తిరపతి దాపు - టాన్యాకు తగిలిన అతి చిన్నగాయంతో సామాజిక వ్యత్యాసం పరాకాష్ఠకు చేరుకుంటుంది

తిరపతి చస్తే ఆ ఊళ్ళెత్తినవారే లేదు టెన్నిస్ ప్లేయర్ టాన్యాకు చిన్న దెబ్బ తగిలితే జనం చేతులమీద ఎత్తుతారు అక్కర్లేదన్న, డాక్టర్లు నిరెండీలు సర్దుతారు

అకలితో....అకలి కోసం

రాతకొండ విశ్వనాథశాస్త్రి రాసిన 'ముక్క' అన్న తన కథలో బహిర్యక్ష వాతావరణం పక్కనే దరిద్ర వాతావరణం, విరియాపీ పక్కనే ఓ మామూలు రొట్టెముక్క, పడబోపేతమైన విందు పక్కనే అకలి హాహాకారాలు అద్భుతంగా చిత్రించారు.

రాజేనేనరావుమందుపొవు,పావులో రాజేనేనరావు రవికలలీడయ పొట్టికలి హాయిగా, జాలిగా "నుండు" పుచ్చుకుంటుంటాడు పొట్టికలి వాళ్ళని ఎంటర్ టెయిన్ చేయడానికి ఓ కథ చెప్తాడు. చెప్పబోయే కథలోని వాతావరణం పావులోని వాతావరణానికి పరిగ్గా విన్నంగా వుంటుంది

పొట్టికలి చెప్పిన కథా సారాంశం యిది: అనాథ కాంతమ్మకు ఇద్దరు కొడుకులు చిన్నవాడు ఎనిమిది తొమ్మిదేళ్ళవాడు ఇటీవలే పైపాయిడ్ మృత్యుగహ్వారంనుంచి బతికి బయటపడి అకలితో నకనకలాడుతుంటాడు అలా అకలితో నకనకలాడుతున్న ఆ కుర్రవాడు తనకు దొరికిన ఓ చిన్న రొట్టె ముక్కను తినడానికి సిద్ధంగా వుంటాడు ఇంతలోనే ఆమె రెండో కొడుకు, పదకొండు పండ్రెండేళ్ళవాడు తుపాకులు వస్తాడు. వాడు తిన్నగా బండి కాసుంచి, తప్పు తప్పు అకలి కాసుంచి, వస్తాడు. పేద వాళ్ళకి అన్ని దురదృష్టాలే. 'దుర్దృష్టవశాత్తూ' ఆమె రెండో కొడుకు కూడా మాంది అకలిమీదుంటాడు అంచుకని వాడు రొట్టె ముక్కకోసం తమ్ముడిమీద పాంబమ్ ఎమానందాడి చేస్తాడు. తమ్ముడు కూడ మండే అకలికోవున్నాడు కాబట్టి వాడి సర్వశక్తులూ జడ్డి రొట్టెముక్కనుకాపాడుకోవటానికి ప్రయత్నిస్తాడు. పరిణామంగా అన్నా తమ్ముళ్ళమధ్య అతి చిన్న రొట్టెముక్కకోసం భీకర ద్వంద్వ యుద్ధం జరుగుతుంది ఆ యుద్ధాన్ని రాతకొండ కథలోనే చెప్పడం సముచితం.

అంబరిశినే కందుగిన్న చిన్నవాడి చేతిలోంచి పెద్దవాడి తలమీదికి ఎగిరి ధీకొనగా కారిన రక్తం దూసి ఎక్కడున్న వాడివలా కొయ్యబారిపోతాడు కిందనున్న కంచుగిన్నెతీసి గదలా,గొడ్డల్లా త్రిప్పి వెర్రివాడిలా ఆ తమ్ముని మతకమంతంచేయడికి తోసి పొక్కిపట్టి ఆ ఆయుధంతో ఆ పెద్దవాడు ఆ చిన్నవాడిని మృత్యు భీకరంగా ఎలా మోదాడో, ఎలా బాదేడో చూస్తే మృదుజీవి నువ్వు మూర్ఛపోతావు ...

ఈ దెబ్బలకు వాడు అంటే సొంతం అన్నదేతికి దావడంతో కథ క్లైమాక్స్ చేరుకుంటుంది ఇది అకలితో అకలికోసం జరిగిన హత్య. ఈ హత్యకు కారణం సామాజిక వ్యత్యాసాలుకాక మరేమిటి?

అభయన దాసో (దాగంటి సోమయాజులు)

అకలితో తుస్తి

గారి కుంటుదాకు తదను వకిలిద్దాం మోతుబరి దనిక) రైతు కూతురు పారమ్మ వ్యవసాయ కార్మికుని కూతురు గనిరి ఇద్దరిదీ ఒకటే వయసు కాని ఇద్దరి పరిస్థితుల్లో మాత్రం తేడా దాలావుంది అసలు వాళ్ళని పిలవడంలోనే తేడా వున్నాది. మోతుబరి కూతురును "పారమ్మ" అంటారు. వ్యవసాయ కూలిదాని కూతురునేమో గనిరి అంటారు తమ అమ్మాయి పేరు పక్కన అమ్మకు కూడా నోచుకోలేదు

పారమ్మా ఇతర పిల్లలు పరపక్షతి నమస్తుభ్యం అంటూ బళ్ళో విస్పంగా కస్పూలీగా తదువుకొంటుంటే పాపం గనిరెమో కంచలేదుకోసు కళ్ళం పేపుకి వెడుతుంది. ఆ అమ్మాయి అలా వెడితే తప్ప వాళ్ళ పొయ్యిలో పిల్లి లేచదు మరి ఉన్న వాళ్ళ

సైనిక కూటాలలో మళ్ళీ పాక్ ఆసక్తి : పోవియట్ ఆందోళన

మాస్కో, నవంబరు 29

సైనిక కూటములలో పాకిస్తాన్‌కు తిరిగి ఆసక్తి కలగడంవల్ల మాస్కో ఆందోళన చెందుతూందని పి. టి. ఐ విలేకరి రాస్తున్నాడు

హిందూ మహా సముద్రంలో సెంటో నౌకాదళ విన్యాసాలలో పాల్గొనడమే పాక్ కొత్త ఆసక్తికి నిదర్శనం "సెంటో విన్యాసాలు ఈనాటి ధోరణులకు పొత్తు పొసగనివి. ఉద్రిక్తతల సడలింపుకు వ్యతిరేకమైనవి. ఆ ప్రాంతంలో శాంతి, భద్రతలకు భంగకరమైనవి" అని ప్రావ్దా నిన్న ఒక వ్యాఖ్యానంలో తెలిపింది "సెంటో విన్యాసాలలో అమెరికా, బ్రిటన్, ఇరాన్, టర్కీలతోపాటు పాకిస్తాన్‌కూడా పాల్గొన్నదని తెలిపింది. దురాక్రమణపూరిత కూటముల విధానాలకు ప్రపంచ ప్రజల ప్రతిఘటన నానాటికి పెరుగుతున్న తరుణంలో సెంటో కూటమి కార్యకలాపాలను ఉధృతం చేస్తున్నదని"

ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న జన సమన్వయం సందర్భంగానేకాక ఆ ప్రాంతభద్రతల దృష్ట్యాకూడా విన్యాసాల ప్రమాదాన్ని ప్రాప్తాప్రస్తావించింది. భారత్‌లోని ఆసక్తి మాత్రమే లేకపోగా సెంటోగిగోగార్డియాలో అమెరికన్ సామ్రాజ్యవాదుల యుద్ధ స్థావరానికి వ్యతిరేకంగా హిందూ మహాసముద్రం శాంతిమండలం కావాలని ఉపఖండ ప్రజలు సాగిస్తున్న పోరాటాన్ని ఆయన వివరించాడు

"హిందూమహాసముద్రంలో సెంటో బలప్రదర్శన అక్కడి ప్రజల సంక్షేమం ఆకాంక్షలకు విరుద్ధమైనది సెంటో నౌకా విన్యాసాలు ఆ ప్రాంతంలోని శాంతికాముక దేశాల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తుంది అని తెలిపాడు.

ఐదవ ప్రణాళిక పునర్వ్యవస్థీకరణ

శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడి

కలకత్తా, నవంబరు 29

ఆర్థిక సంవత్సర ప్రణాళికను పునర్వ్యవస్థీకరించటం జరుగుతుందని ఆర్థిక శాఖమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం వెల్లడించారు తెలియజేశారు

డమ్‌డమ్ విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ అయిదవ ప్రణాళిక ప్రస్తుతం ముసాయిదా దశలోనే వుందని దానికి తుది రూపం యివ్వవలసి వుందన్నారు.

ఇటీవలికాలంలో ధరలు 3.2 శాతం తగ్గాయని అన్నారు. ధరలను తగ్గించేందుకు తీసుకున్న చర్యలను కట్టుదిట్టం చేస్తామని అన్నారు. ధరలు తగ్గటానికి అనేక కారణాలు వున్నాయని అన్నారు.

విదేశాలలో పరిశ్రమలు స్థాపించేందుకు వెళ్ళే భారతీయులకు సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు.

సింగరేణి గనుల యాజమాన్యం అక్రమ చర్యలు

బెల్లంపల్లి, నవంబరు 30

సింగరేణి బొగ్గుగనుల యాజమాన్యం 1967 డిసెంబర్‌లో జరిగిన ఒప్పందానికి విరుద్ధంగా ఈ నెల 22 వ తేదీ నుండి కొత్త కట్టుబ్బుపై పనిభారం పెంచింది.

కనీసం పారిశ్రామిక వివాదాల చట్టం క్రింద 21 రోజులు గడువు తో నోటీసు కూడా యివ్వకుండా యాజమాన్యం అక్రమంగా, ఏకపక్షంగా సర్వీసు పరిస్థితులను మార్చు చేసింది

డ్యూటీ లో వున్న వేలు మందికైగా కొత్త కట్టుబ్బుపు, పనిలోకి రావియడంలేదు.

కొత్త కట్టుబ్బు, కొత్త పిల్లర్లు, ఇతర తరగతులకు చెందిన మొత్తం 18 వేల మంది యాజమాన్యం అనుసరిస్తున్న అక్రమ వైఖరికి నిరసనగా గత 6 రోజులుగా ఆందోళన చేస్తున్నారు

యాజమాన్యం అనుసరిస్తున్న చట్టవిరుద్ధ చర్యలను, కార్మికుల ఆందోళనను అణచివేసేందుకు పోలీసుల సహాయాన్ని తీసుకొనడానికి యాజమాన్యం ప్రయత్నాలు చేస్తున్నది

పర్మినెంటు కార్మికుల స్థానాల్లో క్యాజువల్ వర్కర్లను ప్రవేశపెట్టాలని ప్రయత్నాలు చేస్తూంది

కార్మికుల ఆందోళన అణచివేయడానికై కళ్యాణి ఇని పోలీస్ సబ్‌ఇన్స్‌పెక్టర్, యాజమాన్యం కొమ్ముకాసి కార్మికులను వేధించడం ప్రారంభమైంది.

సమస్య పరిష్కారానికి యాజమాన్యం సంప్రదింపులు జరపడానికి పూనుకోవడం లేదు.

శ్రీ నాగిరెడ్డి నాయకత్వంగల ఐ.ఎన్.టి.యు.సి. నాయకత్వం కార్మికుల న్యాయమైన ఆందోళనకు వ్యతిరేకంగా పనిచేస్తున్నది.

నిషేధాజ్ఞ పిబ్బంది దాడులు

హైదరాబాదు, నవంబరు 29

ఈనెల 28 వ తేదీన హైదరాబాద్‌జిల్లా చెరియాల్ గ్రామంలోని వెంకటేశ్వర రైస్ మిల్స్‌పై నిషేధాజ్ఞ పిబ్బంది దాడిచేసి రు 26 వేలు ఖరీదుచేసే 247బస్తాల ధాన్యం 20 క్వింటాళ్ళ బియ్యం, 3 క్వింటాళ్ళ నూకలు, 13 బస్తాల తొన్నలు స్వాధీనపరుచుకొన్నారు.

మిల్లు యజమాని విద్యా వీరయ్యను అరెస్టుచేసి మంచిర్ వేట పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు చేశారు

అనకాపల్లిలో

ఈనెల 22 వ తేదీన విశాఖపట్నంజిల్లా అనకాపల్లిలోని ఆహారధాన్యాల దుకాణాలపై నిషేధాజ్ఞ పిబ్బంది దాడులు జరిపి రు 34,000 విలువచేసే 139 క్వింటాళ్ళ బియ్యాన్ని స్వాధీనపర్చుకొన్నారు.

దీంతో ను అరెస్టుచేసి అనకాపల్లి పోలీసు స్టేషన్‌లో కేసులను నమోదు చేశారు

షంషీర్ పేటలో

ఈ నెల 23 వ తేదీన హైదరాబాద్‌జిల్లా, మంచిర్ వేటలో నిషేధాజ్ఞ నిప్పంది నిద్రపేట నుండి హైదరాబాద్‌కు రహస్యంగా 142 బస్తాల ధాన్యాన్ని రవాణా చేస్తున్న ఒక లారీని పట్టుకున్నారు. లారీతోపాటు రు 9 వేలు విలువచేసే ధాన్యాన్ని కూడా స్వాధీన పరచుకున్నారు.

లారీ డ్రైవరును, క్లీనరును అరెస్టుచేసి మంచిర్ వేట పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు చేశారు

బియ్యం స్వాధీనం

ఈనెల 23 వ తేదీన నిజామాబాద్‌జిల్లా హన్‌సంహూజ్ వద్ద మహారాష్ట్రకు 13 బంగాలపై 28 క్వింటాళ్ళ బియ్యాన్ని దొంగ రవాణా చేస్తుండగా నిషేధాజ్ఞ అధికారులు పట్టుకొని రూ 24,180 విలువచేసే ఒంటెలను, బియ్యాన్ని స్వాధీనపరచుకున్నారు

11 మందిని అరెస్టుచేసి బోధన్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

హిందూపూర్‌లో

ఈ నెల 23 వ తేదీన అనంతపూర్ జిల్లా, హిందూపూర్ గ్రామంలో నిషేధాజ్ఞ పిబ్బంది దాడులు జరిపి చిల్లర దుకాణాల నుండి రు. 7500 విలువచేసే 37 క్వింటాళ్ళ బియ్యాన్ని స్వాధీనపరచుకున్నారు.

ఈ సందర్భంగా హిందూపూర్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు

శంకర్ పల్లిలో

ఈనెల 24వ తేదీన హైదరాబాదు జిల్లా శంకర్‌పల్లిలో శేషెట్టి రాములు దుకాణంపై నిషేధాజ్ఞ పిబ్బందిదాడి జరిపి రూ 8475 విలువచేసే 37 క్వింటాళ్ళ బియ్యాన్ని స్వాధీనపరచుకున్నారు. దీంతను అరెస్టుచేసి వికారాబాద్ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

పశువుల మేతకు, త్రాగేనీటికి, తిండిగింజలకు కటకట

తక్షణ చర్యలకై అనంతపురం జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గం డిమాండ్

అనంతపురం, డిసెంబరు 1

అనంతపురం జిల్లాలో వర్షాభావం వల్ల పైర్లు పోయాయి ఎండుపుల్ల మేతకు, త్రాగే నీటికి కటకట మీర్చుడింది తిండిగింజల ధరలు తగ్గ లేదు, గ్రామాలలో తిండిగింజలు దొరకటంలేదు వ్యవసాయ కార్మికులకు పనులు లేవు

ఈ పరిస్థితిలో ప్రభుత్వం తక్షణ చర్యలుగా కూలీలకు కరువు నివారణ పనులు కల్పించాలి తుంగభద్ర ఎగువ కాలువ రెండవ దశ కాలువను, ముఖ్యంగా పులివెందుల, గుంతకల్లు కాల్వలను ముమ్మరంగా త్రవ్వించటానికి పూనుకోవాలి పంచిపెట్టు లేని గ్రామాలకు రిగ్గులు పంపించి, బోరింగులు వేయించాలి చిన్న, మధ్యతరగతి రైతుల నుండి వివిధ రకాల అప్పుల వసూళ్ళు ఆపాలి అని నవంబరు 19 20 తేదీలలో సమావేశమైన జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గం ఒక తీర్మానంలో డిమాండ్ చేసింది.

ఆఖరులో వర్షాలు కురిసినా కేవలం హిందూపురం, పెనుకొండ, కదిరి తాలూకాలలో, అదీ కొద్దిభాగం మాత్రమే కురిశాయి, కళ్యాణదుర్గం, రాళ్ళపల్లి ఫిర్కాలలో పైర్లు పోయాయి, ఎర్రచేలలో ముంగారి తొన్నపూర్తిగా పోయిందని, కొత్తగావస్తున్న వడ్ల ధర 70 కేజీల (హుండ) రు. 80, వారధిల్లో రూ. 100, 150, రాగులు రు. 130, తెల్లతొన్నలు రు. 170, ఎర్రతొన్నలు రు. 150 వున్నాయని పట్టణాలలో చిల్లరగా అమ్మే ధరలుతగ్గలేదని తీర్మానంలో పేర్కొన్నారు.

అండర్ ఇంజన్లు పెట్టుకున్న రైతులకు కరెంటు దొరకలేదు డీసెల్ అయిల్‌ధర తగ్గలేదు తుంగభద్ర ఎగువ కాల్వ క్రింద వరి నిడుదులాగా లేదు. వర్షాలు లాగా పడిన ప్రాంతాల్లో పైర్లకు తెగుళ్ళు వచ్చాయి అని కూడా పేర్కొనబడింది.

తుంగభద్ర ఎగువకాలవ రెండవదశకు యీసారు బడ్జెటులో కేటాయించిన రు. 240 లక్షల మొత్తంలో కోతపెట్టి, ఆ మొత్తాన్ని యితర ప్రాజెక్టులకు తరలించటం దారుణమని, మొత్తాన్ని తక్షణమే మంజూరుచేసి పనిని త్వరితం చేయాలని కార్యవర్గం కోరింది

వాళ్ళగ్రంథాలయోర్ పేట్ విక్రయకేంద్రాలను కడప, కర్నూలు, తిరుపతిలో పెట్టి అనంతపురంలో పెట్టకపోవటం పరిశీలించదని, అనంతపురం జిల్లాలోని రిపైర్ డిపోలు కర్నూలు పోలా కొనుగోలు

డోర్నకల్ రైల్వే పోలీసుల అఘాయిత్యాలు

ఖమ్మం నవంబరు 29

డోర్నకల్లు రైల్వే పోలీసులు యీనెల 21వ తేదీ రాత్రి పాపటపల్లి హరిజనవాడపై ఐడి ఘటం వెంకయ్య, చెర్కుపల్లి వెంకయ్య, కస్తాల తిర్పయ్య, కస్తాల చిన్నప్పల ఇండ్లలో తొరపడి, వివస్త్రణా రహితంగా పోదాచేసి, వారి ఇండ్లలో ఏమీ దొరక్కపోయేసరికి వారిని డోర్నకల్లు తీసుకొని వెళ్ళి ఒక రోజంతా బందించి వివరీతంగా దెబ్బలుకొట్టి రు 120/- లు తీసుకొని వదలి పెట్టారు

అదే రోజున చిమ్మపుడి గ్రామంవెళ్ళి శ్రీ బొర్లి రామశేషయ్య అనే వ్యాపారి ఇంటిపై దాడిచేసి ఆయనపై ఏదో నేరం పెట్టి బేడీలువేసి తీసుకెళ్ళామని భయపెట్టి వెయ్యి రూపాయలు తీసుకు పోయినట్లు తెలియ వచ్చింది

రైల్వే రక్షక దళరంగా నియమింపబడిన యీ పోలీసులు గ్రామాల వెంబడి విచ్చలవిడిగా దాడులు చేయడం, అమాయకులను బెదిరించడం, విపరీతంగా అందాలు కాజేయడం యీ ప్రాంతంలో పరిపాటైపోయింది ఈ పోలీసులు చేస్తున్న అఘాయిత్యాలను అధికారులు విచారించవలసిందిగా ప్రజలు ఆందోళన చేస్తున్నారు.

(వి. వి.)

రేడియో

మంగళవారం డిసెంబరు 3

శక 1896 క్రోధి అగ్రహారమాస 12

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. (7140 కి.హెర్ట్జ్)

6.10 భక్తిరంజని - వెంకటాద్రి కీర్తనలు; 7 00 జంత్రసమ్మేళనం; 7 30 సంగీత సుధ; 7.45 చిత్రసీమ. వర్ణగారి, కృష్ణార్జున యుద్ధం, రామయ్య తండ్రి, ఓ సీత కథ; 11.45 ఉన్నత పాఠశాలకు - 3 వ తరగతికి; 12 05 సంగీత సుధ; 1.10 చిత్రసీమ- చెల్లెలి కాపురం, దొరబాబు ఇదన్ రాముడు, మనుషుల్లో దేవుడు; 2 10 ఉన్నత పాఠశాలకు - 8 వ తరగతి; 5.30 సమీక్షా హార్ - నాదస్వరం; 8.00 నాటిక - పి. రిలే; 8 30 కర్ణాటక సంగీతం; 10.00 నాదస్వరం; 10.30 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ. (840 కి.హెర్ట్జ్)

6.05 భక్తిరంజని: దేశభక్తి గీతం; రామదాస్ కీర్తనలు, హనుమాన్ చాలీసా 7.15 సంగీత శిక్షణ - సీనియర్లకు; 7.30 భక్తి పర్వ సంగీతం. సత్య హరిశ్చంద్ర, సంపూర్ణ రామాయణం, సారంగధర; 7.45 ముద్దు సంగీత; 8.20 పాకాల ముదిరత్నం వయొలిన్; 11.45 ఉన్నత పాఠశాలకు; 12.05 వయొలిన్; 1.20 లలిత సంగీతం; 1.30 వరికాపాటి - కవలం కార్యక్రమము. 2.10 హైస్కూళ్ళకు; 5.30 హై రిలే; 6.20 లలిత సంగీతం; 6.30 పురాణ కాలక్షేపం; 7.45 యువవాణి - లలిత సంగీతం; 8.00 దూరదర్శన సంధ్యాంశం - నాటిక; 9.45 లలిత సంగీతం; 10.00 ధిమ్మ తరిత - కథాకాలక్షేపం; 11.00 ప్రసార సమాప్తి.

నగరంలో టికెట్ సినిమాలు

శ్రీనివాస	సత్యానికి సంకెళ్ళు
శ్రీ సరస్వతి	నవగ్రహ పూజా మహిమ
రాజకుమారి	దిరంతీపుంజ
శ్రీ మారుతీ	దేవదాసు
శేషమహల్	రోటీ కపడా మకాన్
దుర్గాకళామందిరం	జీవితాశయం
అంబికా	చోర్ చోర్
శ్రీరామా	వెంకటేశ్వరకళ్యాణం
ఉర్వశి	దివ్యలాంటిమనిషి
మేనక	వల్లె పడుచు
శ్రీకనకదుర్గ	కంచుకోట
విజయాలూక్స్	కళానాయకుడు
శ్రీవినోదా	నుంచిమనుషులు
లక్ష్మీటాకీస్	అమ్మ మనసు
అప్సర	దొరబాబు
హైందవ్	పోలు
నవరంగ్	విక్టరీ స్టోరీ
శ్రీలీలమహల్	లాస్ట్ ఇన్ ది అర్త్
వెంకటేశ్వర	అంగ్లీ
దుర్గామహల్	ఆయనేంహా
మోహన్ దాస్ చిత్రమందిర్	చిక్కుడుదొరకడు



యుగోస్లావియా 'జోజా హైహోవిక్'
నృత్య బృందం
రవీంద్రభారతిలో 1974, డిసెంబరు 1, 2 తేదీలలో
సాయంత్రం 6-30 గంటలకు
ఆకర్షణీయమైన జానపద నృత్య ప్రదర్శన
టికెట్ల ద్వారా ప్రవేశం
రేట్లు: రు. 10, రు. 5, రు. 3
1974 నవంబరు 28 నుండి దిగువ ప్రదేశాలలో
అడ్వాన్సు బుకింగ్
1. రాష్ట్ర సమాచార కేంద్రం
గృహకల్ప ఆవరణ
ముక్రంజాహీ రోడ్డు, హైదరాబాదు.
ఉ. 9 గంటల నుండి రా. 7 గంటల వరకు
2. రవీంద్ర భారతి
1974 డిసెంబరు 1, 2 తేదీలు
ఉ. 11 గంటల నుండి

మీరు ఎదురుచూస్తున్న బూజు నాశకమందు!
డాయ్‌ఫోలటాన్ 'సతత' చర్యగలిగి దీర్ఘకాల ముండగల రక్షణనిస్తుంది.

- జీవసంబంధమై, పాదరస రహితమై 'సతతము' నిల్వ ఉండే చర్య గల్గినది.
- విస్తృత-చర్య గల్గినది— 100% పైగా బూజు సంబంధమైన తెగుళ్ళను అదుపులో పెడుతుంది.
- దిగుబడిని అధికం చేసేందుకు తోడ్పడుతుంది మరియు పండు యొక్క రంగును పెంచుతుంది.
- విత్తనాలపై వేయవచ్చును. ఎకరానికి అయ్యే ఖర్చు తగ్గిస్తుంది.

వివరాలకు ఈక్రింది అడ్రసుకు వ్రాయండి,
రాల్లీస్ ఇండియా లిమిటెడ్
ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ డివిజన్,
320, లింగిచెట్టి స్ట్రీట్, మద్రాసు

RALLIS TATA FIBON PESTICIDES

రాల్లీస్ ఇండియా లిమిటెడ్
ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ డివిజన్,
21, రేవరన్ స్ట్రీట్, బొంబాయి 400 001

DIFOLATAN® is the Registered Trade Mark of Chevron Chemical Company, San Francisco, California, U.S.A., for a sulphenimide fungicide.

OBM-3132 A TEL



మీరు చవిమాసే ప్రతి హనీ బీ బ్రాంది
గుటకలోనూ ఫ్రాన్సు యొక్క చిన్న భాగం ఉంది

హనీబీ బ్రాంది చవిచూడండి ఒక్క సారి ఫ్రాన్సుకి వెళ్ళిన అనుభవాన్ని పొందండి

హనీ బీ
బ్రాంది
ఆ ఫ్రెంచి అనుభూతి కోసం!

విశాలాంధ్ర విద్యాసమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: కె. రామలింగారెడ్డి, ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, హైదరాబాద్. 520004 R. No. 1138/57.